# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT 9948686969 9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 సోమవారం 13 జనవరి 2025

Digital Edition


# సీఎం రేవంత్ మూలాలు అక్కడివే..

## కవిత సంచలన ఆరోపణలు!





ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివి ఆర్ఎస్ఎస్ మూలాలే అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సంచలన ఆరోపణలు చేశారు. అందుకే మైనారిటీల పట్ల సీఎం రేవంత్ వివక్ష చూపుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివారం నిజామాబాద్లో మీడియా సమావేశం నిర్వహించిన కవిత.. గాంధీ కుటుంబాన్ని చూసి మైనారిటీలు కాంగ్రెస్కు ఓట్లు వేశారు. కానీ ఇప్పుడు మైనారిటీల నమ్మకాన్ని కాంగ్రెస్ వమ్ము చేస్తుందన్నారు. కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో ఒక్క మతకల్లోలం కూడా జరగలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అనేక మతకల్లోలాలు జరిగాయంటూ మండిపడ్డారు.రాష్ట్రంలో మతకల్లోలాలను నిరోధించడానికి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? గంగాజమునా తెహజీబ్లా ఉన్న తెలంగాణలో చిచ్చుపెడుతున్నారు. మైనారిటీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ విస్మరించింది. మైనారిటీ డిక్లరేషన్ అమలు ఏమైంది? మైనారిటీ డిక్లరేషన్ను వెంటనే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారుఇక మైనారిటీలకు కేటాయించిన బడ్జెట్లో కనీసం 25 శాతం కూడా ఖర్చు చేయలేదన్నారు. రూ.3వేల కోట్లు కేటాయించి కేవలం రూ.700 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఆరోపించారు. షాదీ ముబారక్ కింద రూ.1.6 లక్షలతో పాటు తులం బంగారం ఇస్తామని ఎగ్గొట్టారన్నారు. నిజామాబాద్లో తబ్లిఖీ జమాత్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో తాము పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# 26న నాలుగు పథకాలు



ప్రజా గొంతుక డెస్క్ 75వ గణతంత్ర దినోత్సవం రోజున గ్రామసభల్లో చర్చించి రాష్ట్రవ్యాప్తంగా నాలుగు పథకాలను ఒకేసారి అమలు చేస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రైతుభరోసా, భూమిలేని నిరుపేదలకు రూ.12వేలు, తెల్లరేషన్కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను జనవరి 26న ఆచరణలోకి తెస్తామని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పీకల్లోతూ అప్పుల్లో కూర్చిందని, అయినప్పటికీ ఇచ్చిన హామీ మేరకు అన్ని పథకాలనూ పూర్తిస్థాయిలో అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఇండ్ల స్థలాలపై మాట్లాడలేనని, జర్నలిస్టులకు మిగిలిన సౌకర్యాలను సమకూర్చేందుకు కృషి చేస్తానన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. నాటి ప్రభుత్వం ఎన్నికలున్నప్పుడే తెల్లరేషన్కార్డులు ఇచ్చేదన్నారు. మొన్న ముఖ్యమంత్రితో జరిగిన కలెక్టర్ల సమావేశంలో పేర్కొన్న మేరకు జనవరి 26వ తేదీ నుంచి అర్హులకు తెల్లరేషన్కార్డులు ఇస్తామని చెప్పారు. గత ప్రభుత్వం ఎకరానికి రూ.5వేల చొప్పున రైతుబంధు ఇస్తే తమ ప్రభుత్వం రూ.6వేల చొప్పున ఇచ్చేందుకు సిద్ధమైందన్నారు. రాష్ట్ర ఆర్థికస్థితి మెరుగుపడ్డాక ఎన్నికల్లోగత ప్రభుత్వం ఎకరానికి రూ.5వేల చొప్పున రైతుబంధు ఇస్తే తమ ప్రభుత్వం రూ.6వేల చొప్పున ఇచ్చేందుకు సిద్ధమైందన్నారు. రాష్ట్ర ఆర్థికస్థితి మెరుగుపడ్డాక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా ఏడాదికి రూ.15వేల చొప్పున ఇస్తామని తెలిపారు. భూమిలేని పేదలకు ఏడాదికి రూ.12వేలు, రెండు విడతలుగా రూ.6వేల చొప్పున జనవరి 26 నుంచి అమలు చేస్తామన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు సవాల్..

ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట్ట ముంచిందని ఆరోపించారు మాజీ మంత్రి హరీష్ రావు. ఇవాళ ఆయన సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతూ.. ముంచింది కాక సిగ్గులేకుండా సంబరాలు చేయమంటున్నారు సీఎం రేవంత్ రెడ్డి అని ఆయన మండిపడ్డారు.రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ గాంధీ వరకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చిన నేను బహిరంగ చర్చకు సిద్ధమని, 100 రోజుల్లో అమలు చేస్తామన్న హామీలు రైతులకు అమాలయ్యాయా..? అని ఆయన వ్యాఖ్యానించారు. 15 వేలు రైతు భరోసా ఇస్తామని చెప్పి 12 వేలు ఇస్తున్నారని, వానాకాలం గుండు సున్నా ఇచ్చి యాసంగిలో కోతలు పెడుతున్నారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాల్లో వస్తే 15 వేల హామీ ఏమైంది అని నిలదీయండని, మూడు పంటలకు రైతు బంధు ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఒకే పంటకు ఎలా ఇస్తారో సమాధానం చెప్పాలన్నారు హరీష్ రావు. కౌలు రైతులకు ఇచ్చిన హామీ ఏమైందో రేవంత్ కే తెలియాలన్నారు. వ్యవసాయ కూలీలకు 12 వేలు ఇస్తామన్న సీఎం రేవంత్ ఇప్పుడు కేవలం 10 లక్షల మందికే ఇస్తాం అంటున్నారని, మన రాష్ట్రంలో ఒక కోటి 2 లక్షల మంది కూలీలు ఉంటే 10 లక్షల మందికి ఇస్తే ఇదేం నీతి..? అని ఆయన ప్రశ్నించారు. హోంమంత్రి గా సీఎం రేవంత్ రెడ్డే ఉన్నారని, ఆయన మోసంతో దాడుల వెనుక ఆయన హస్తం ఉందని ప్రజలకి అనుమానం కలుగుతోందన్నారు. ప్రజా పాలన కేవలం పేపర్ పై ఉంది ప్రతీకార పాలన రాష్ట్రంలో నడుస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని రావణ కాష్ఠలా మార్చేశారని, ఆరు గ్యారెంటీల గురించి అడిగితే మాపై దాడులు చేయిస్తారా..? అని హరీష్ రావు ఫైర్ అన్నారు.

# కొత్త రేషన్ కార్డులపై మంత్రి పొన్నం కీలక ప్రకటన




ప్రజా గొంతుక డెస్క్ నెల 26 నుంచి కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇవాళ హైదరాబాద్ లోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అధికారులు, గ్రేటర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు ఫీల్డ్ వెరిఫికేషన్ ఉంటుందన్నారు. జనవరి 20-24 మధ్య వార్డుల వారీగా ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందని ఆయన వివరించారు. 21 నుంచి 25 మధ్యలో డేటా ఎంట్రీ పూర్తి కానుందని మంత్రి తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ప్రకటించారు మంత్రి పొన్నం ప్రభాకర్. అర్హులైన లబ్ధి దారులకు అందరికీ రేషన్ కార్డులు అందుతాయి..గత పదేళ్లుగా రేషన్ కార్డులు విడుదల కాలేదని గుర్తు చేశారు. పెళ్ళైన మహిళలు ఒక ఇంటి నుంచి మరొక ఇంటికి వెళ్లిన వాళ్లకు పేర్లు మార్చునే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. ప్రజలు కూడా ప్రభుత్వం ఇచ్చే ఈ అవకాశం వినియోగించుకోవాలని కోరారు.సీఎంకు రూ.88.55 కోట్ల సింగరేణి కాలరీస్ డివిడెండ్ చెక్కుఈ నెల 21 నుంచి అర్హులైన వారి వివరాలను డేటా ఎంట్రీ చేస్తామని తెలిపారు. 26 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఉంటుందని అన్నారు. ఇక ఇందిరమ్మ ఇళ్ల కోసం కూడా త్వరలోనే దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. హైదరాబాద్లో స్థలం ఉండి ఇళ్లు లేని వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని ప్రతి నిరుపేదకు ఇళ్లు ఇవ్వడమే తన ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి త్వరలోనే లబ్ధిదారులకు కేటాయిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# ఢిల్లీ ముఖ్య మంత్రి విజ్ఞప్తికి భారీ స్పందన..

ప్రజా గొంతుక డెస్క్ ఈ పరిస్థితుల మధ్య ముఖ్యమంత్రి అతిషి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల ప్రచార ఖర్చుల కోసం ఆమె కొత్త కాన్సెప్ట్తో ముందుకు వచ్చారు. క్రౌడ్ ఫండింగ్ ద్వారా నిధులు సేకరించాలని ఆమె నిర్ణయించింది. ఆమె ఈ ఉదయం తన నియోజకవర్గంలో క్రౌడ్ ఫండింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషికి క్రౌడ్ ఫండింగ్ కింద కేవలం 4 గంటల్లోనే 11 లక్షల రూపాయలకు పైగా విరాళాలు అందాయి. 190 మంది అతిషికి రూ.11 లక్షల 2 వేల 606 విరాళంగా ఇచ్చారు. అతిషి ఉదయం 10 గంటలకు క్రౌడ్ ఫండింగ్ కోసం విజ్ఞప్తి చేశారు. కల్కాజీ నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి అతిషి రూ.40 లక్షల క్రౌడ్ ఫండింగ్ కోసం ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్యమూర్తి స్వామి వివేకానందకు ఘన నివాళి





షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఫరూక్‌నగర్‌లో వివేకానంద విగ్రహానికి నివాళులర్పించి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు

మన సాక్షి గొంతుక / తెలంగాణ బ్యూరో

భారతీయ యువతకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఫరూక్‌నగర్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ, స్వామి వివేకానంద తత్వాలు, బోధనలు యువతకు మార్గదర్శకంగా ఉంటాయని పేర్కొన్నారు. “లేవండి, మేల్కొనండి, లక్ష్యాన్ని చేరే వరకు విశ్రమించకండి” అన్న స్వామి సందేశం యువతలో నూతన ఉత్సాహం నింపిందని, వారి ఆచరణలను అనుసరించడం ద్వారా వ్యక్తిగత అభివృద్ధితో పాటు దేశ అభ్యున్నతికి తోడ్పడవచ్చని చెప్పారు.ప్రత్యేక ఆకర్షణ:ఈ సందర్భంగా హిందూ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే శంకర్, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా యువతకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమం నిర్వహణ:ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ అలీ ఖాన్ బాబర్, జమ్రుద్ ఖాన్, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, తిరుపతిరెడ్డి, బస్వం, కోమ్ము కృష్ణ, గడ్డం శ్రీనివాస్ యాదవ్, ముబారక్ ఖాన్, పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి, లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు.సంఘానికి అభినందనలు:వివేకానంద యువజన సంఘం సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించారని, వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# అర్చకులకుజీతాలివ్వండిమహాప్రభో.డి.రాఘవ శర్మ.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అందరూ కుటుంబంతో కలిసి సంతోషంగా సంక్రాంతి పండుగను జరుపుకొంటే.. పూజారులు మాత్రం పస్తులుండాల్సిన పరి స్థితి వచ్చింది.జీతాలివ్వండి మహాప్రభో అంటూ రాష్ట్రం లోని ఏడు వేల మంది అర్చకులు వేడుకుంటున్నారు.అని డి.రాఘవ శర్మ. అర్చక సంఘ ఈసీ మెంబర్.ఒక ప్రకటనలో తెలిపారు.ఆదాయాలు లేని కొన్ని ఆలయాలకు ధూప దీప నైవేద్య పథకం కింద ప్రతి నెలా అర్చకులకు అందజేస్తున్న ఆర్థిక సాయం మూడు నెలలుగా నిలిచిపోయింది. దీంతో పూజలకు కావ ల్సిన సామగ్రిని భక్తులిచ్చే కానుకలతోపాటు తెలిసిన వారి వద్ద అప్పు తెస్తూ ఆలయాల్లో పూజలు చేస్తున్నారు. కాగా,గౌరవ వేతనం అందక కుటుంబ పోషణ భారం అవుతుం దని పూజారులు వాపోతున్నారు. కేవలం భక్తుల కానుకలపై ఆధారపడి కుటుంబాన్ని నెట్టుకురావడం భారంగా ఉందని, ప్రభుత్వం వెంటనే వేతనాలను రిలీజ్ చేయాలని కోరుతున్నారు. ధూపదీప నైవేద్యాలకు నోచుకోని కొన్ని ఆల యాలను గుర్తించి రూ 6 వేలుగా ఉన్న వేతనానికి.ధూపదీప నైవేద్యం కింద రూ.4 వేలు చొప్పున కలిపి రూ.10 వేలు ఇచ్చింది. ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.12 వేలకు పెంచుతామని హామీ ఇచ్చింది.కానీ నేటికీ హామీ అమలు కాకపోగా.ఇదివరకు ఇచ్చే రూ.10 వేలు కూడా మూడు నెలలుగా రావడం లేదంటూ అర్చకులు వాపోతున్నారు.పెరుగుతున్న నిత్యా వసర సరుకుల ధరలను దృష్టిలో ఉంచుకొని ధూపదీప నైవే ద్యానికి రూ.10 వేలు, గౌరవ వేతనం రూ.13 వేలు కలిపి మొత్తం రూ.23 వేలు ఇవ్వాలని రాష్ట్ర అర్చకుల సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. పెండింగ్ వేతనాలను సంక్రాంతిలోగా విడుదల చేయాలని డి.రాఘవ శర్మ కోరుతున్నారు.

# స్వామి వివేకానంద జయంతి మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



వరంగల్ తూర్పు నియోజకవర్గం పాపయ్యపేట చమన్ లో కీ.శే. రాయబారపు వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వారి కుమారుల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకనంద 162వ జయంతి వేడుకల సందర్భంగా వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అనంతరం వారు మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని సంస్కృతిని ప్రపంచానికి చాటిన నేత స్వామి వివేకానంద.భరతమాతను ప్రపంచపు అత్యున్నత సింహాసనం మీద కూర్చున్న దృశ్యాన్ని నేను కల్లారా చూసానంటూ వందల ఏళ్ళ క్రితమే వివేకానంద చెప్పిన మాటలను నిజం చేయాలి.అలాగే వారి చరిత్రను ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.వివేకానంద స్ఫూర్తితో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు భారత్ ను ప్రపంచంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దే పనిలో ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.అంతర్జాతీయ వేదికపై హిందూ వేదాంత జ్ఞాన జ్యోతిని వెలిగించిన వేకువ కిరణం,హైందవ జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన భరతమాత ఆభరణం,అణువణువునా దేశభక్తిని నింపుకున్న ఆధ్యాత్మిక విస్ఫుకణమని,యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజనోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.వారితోపాటు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు,కుసుమ సతీష్,రత్నం సతీష్ షా మరియు బిజెపి నాయకులు,స్థానిక పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

# లింగంధన గ్రామంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ రిటైర్ ప్రొఫెసర్ గుబ్బ బాలస్వామి

జీవితంలో “ఆత్మవిశ్వాసమే అన్ని విజయాల మూలం” అనే సూత్రం ఆయన చూపిన మార్గం

కాకతీయ యూనివర్సిటీ రిటైర్ ప్రొఫెసర్ గుబ్బ బాలస్వామి

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



లింగంధన గ్రామంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ ఉత్సవంలో ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ రిటైర్ ప్రొఫెసర్ గుబ్బ బాలస్వామి పాల్గొన్నారు. ఆయన స్వామి వివేకానంద యొక్క జీవితం, ఆత్మవిశ్వాసం మరియు ధర్మం పై తన అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ రాజమోని మధుసూదన్ గౌడ్, మాజీ సర్పంచ్ వీ. కృష్ణయ్య గౌడ్, కేశంపేట మండల ఆదాబ్ హైదరాబాద్ రిపోర్టర్ ఇంగ్లీష్ లెక్చరర్ నాగిళ్ల వెంకట్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కానుగల భాస్కర్, కావలి గుమ్మడయ్య, విద్యార్థులు, బావి భారత పౌరులు పాల్గొన్నారు.స్వామి వివేకానంద (1863–1902) భారతీయ తాత్విక, యోగి మరియు భారతీయ సంస్కృతిని పశ్చిమ ప్రపంచానికి పరిచయం చేసిన ప్రముఖ వ్యక్తిత్వం. ఆయన జీవితంలో “ఆత్మవిశ్వాసమే అన్ని విజయాల మూలం” అనే సూత్రం ఆయనను ప్రేరణ ఇచ్చింది.స్వామి వివేకానంద గురించి కొన్ని విషయాలు తెలియజేసిన రిటైర్ ప్రొఫెసర్ గుబ్బ బాలస్వామి జననం: స్వామి వివేకానంద 1863 జానవరి 12న కాలకాటక (ప్రస్తుతం కోల్‌కతా) లో జన్మించారు. ఆయన అసలు పేరు నరేంద్రనాథ్ దత్త. మానసిక బలంతో ఎదగడం: స్వామి వివేకానంద చిన్నప్పుడు తాత్వికత, ధర్మం మరియు యోగం పై ఆసక్తి చూపించారు. “ఆత్మవిశ్వాసమే అన్ని విజయాల మూలం” అనే ఆయన సూత్రం, ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా నిలిపింది.రామకృష్ణ పరమహంసతో సంబంధం: స్వామి వివేకానంద, రామకృష్ణ పరమహంసను గురువుగా నియమించుకుని ఆధ్యాత్మిక మార్గాన్ని అవలంబించారు.ఆలయాలు %ఌ% యోగ విద్య: స్వామి వివేకానంద, యోగం మరియు ఆధ్యాత్మికతను ప్రపంచానికి పరిచయం చేశారు. చికాగో ప్రపంచ ధర్మ సమ్మేళనం (1893): 1893లో అమెరికాలో జరిగిన చికాగో ప్రపంచ ధర్మ సమ్మేళనంలో స్వామి వివేకానంద భారత్‌కు ప్రతినిధిగా ప్రసంగించారు.అత్మవిశ్వాసం”: స్వామి వివేకానంద భారతీయ యువతకు ఆత్మవిశ్వాసాన్ని పాఠం చెప్పారు, “మీరు మీ లక్ష్యాన్ని సాధించేందుకు నమ్మకంతో ముందుకు పోవాలి” అని ఆయన జీవితం శిక్షణ ఇచ్చింది.శారీరక మరియు మానసిక బలం: స్వామి వివేకానంద యోగం, ధ్యానం, %శ్రీ% మానసిక శక్తిని పెంపొందించడానికి ప్రేరణ ఇచ్చారు.దివ్యమైన రచనలు: “జాతీయ పునరుజ్జీవనం”, “ఆధ్యాత్మికత”, “వేదాంతం”, “జీవితం ఒక పూజ” వంటి రచనల ద్వారా ఆయన పాఠాలు ప్రపంచాన్ని ప్రభావితం చేశాయి ఈ ఉత్సవాల్లో, సార్వత్రికంగా ప్రజలు స్వామి వివేకానంద యొక్క సందేశాన్ని అంగీకరించి, ఆత్మవిశ్వాసం, ధర్మం, యోగం, మరియు భారతీయ సంస్కృతికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

# కూకట్ పల్లి నియోజకవర్గం లో స్వర్గీయ పీజేఆర్ 77జయంతి

ప్రజా గొంతుక కూకట్ పల్లి




కూకట్ పల్లి నియోజకవర్గం పిజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కర్క నాగరాజు ఆధ్వర్యంలో దివంగత నేత మాజీ కార్మిక శాఖ మంత్రి పి.జనార్దనరెడ్డి 77వ జయంతి కార్యక్రమం మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్ లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్క పెంటయ్య హాజరై పీజేఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... పేద ప్రజలకు పీజేఆర్ చేసిన సేవలను గుర్తుకున్నారు. బడుగు బలహీన వర్గాల నేత గా కార్మికుల పక్షపాతి గా స్వపక్షమైన విపక్షమైన నిరంతరం ప్రభుత్వాలతో పోరాటం చేసిన గొప్ప నేతగా చరిత్ర లో నిలిచారని వారు పేర్కొన్నారు.పేద ప్రజల సమస్యల పరిష్కారానికై తనవంతు కృషి చేసారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్క పెంటయ్య తోపాటు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్క స్వామి, బీజేపీ సీనియర్ నాయకులు కర్క డాకయ్య, బి.ఆర్.యస్ పార్టీ సీనియర్ నాయకులు జెల్లా రాము,కర్క శివశంకర్ , యూత్ కాంగ్రెస్ నాయకులు రాచమళ్ళశేఖర్ గౌడ్, పాతపల్లి సాయి, శ్రీకాంత్ యాదవ్, శ్రీనివాస్, పెరుమాండ్ల గోపాల్, శివ, పెరుమాండ్ల నర్సింగ్, బొమ్మర్ది దశరథ్,కర్క మహేష్,రమేష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ముఖేష్ చంద్రను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి..! మెయిన్ స్ట్రీమ్ ప్రింట్ మీడియా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ..!

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో




చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బస్తర్ జంక్షన్ జర్నలిస్టు ముఖేష్ చంద్రను దారుణంగా హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, జర్నలిస్టు సంఘాలు ఆందోళన చేపట్టాయి. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఈ ఆందోళన జరిగింది.ఈ సందర్భంగా మెయిన్ స్ట్రీమ్ మీడియా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ మాట్లాడుతూ, దేశంలో గౌరీ లంకేశ్ వంటి జర్నలిస్టులను హత్య చేసేవారికి కఠినమైన శిక్షలు పడాలని, పాలకులు ఈ క్రూర చర్యలను నిరోధించాలని తెలిపారు.ఇది ఒక ప్రాముఖ్యమైన ముద్రగా, బస్తర్ ప్రాంతంలో సుమారు 120 కోట్ల రూపాయల అవినీతిని వెలుగులోకి తెచ్చిన ముఖేష్ చంద్రను కాంట్రాక్టర్‌ల ముట్టడికి గురి చేసినట్లు పేర్కొన్నారు. వారిపై పోలీసుల కఠిన చర్యలు తీసుకోవాలని, దేశవ్యాప్తంగా జర్నలిస్టుల రక్షణ కోసం చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఖాజపాష (కేపీ), శ్రీశైలం, నరేష్, లక్కకుల రమేష్, జాకీర్, రాకేష్, సాయినాథ్ రెడ్డి, కృష్ణ, అరుణ్ కుమార్, ఫణీంద్ర, రమేష్ అలిగొండ శ్రీను, మల్లికార్జున్, ధరంపాల్, తదితరులు పాల్గొన్నారు.

# లింగంధన గ్రామంలో ఉర్స్ షరీఫ్ ఉత్సవాలకు ఆర్థిక సహాయం చేసిన

కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండెల రాజేందర్ రెడ్డి

ప్రజా గొంతుక తెలంగాణ బ్యూరో (రాజమోని. రవీందర్ గౌడ్)



లింగంధన గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించే 14, 15, 16 తేదీల సలానా ఉర్స్ షరీఫ్ ఉత్సవాలకు కేశంపేట మండల మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బండెల రాజేందర్ రెడ్డి 5000 రూపాయల నగదు ఆర్థిక సహాయం అందించారు.ఈ నగదు, మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు నాగిళ్ళ భాస్కర్, గ్రామ కమిటీ అధ్యక్షులు నెల్లికంటి బాలయ్య, సీనియర్ నాయకులు బాల్ రాం, పురుషోత్తం, కోలా గుమ్మడయ్య గొడుగు యాదయ్య, గుమ్మడయ్యా గోపాల్, శివ దేవేందర్, ప్రశాంత్, రామకృష్ణ, బాలకృష్ణ, రమేష్ బాబు మరియు ఇతర గ్రామస్థులతో కలిసి ఉర్స్ కమిటీ సభ్యులు సయ్యద్ హుస్సేన్ మరియు ఎండీ మొగులాన్ కు అందించారు.ఈ ఏడాది కూడా తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి,బండెల రాజేందర్ రెడ్డి ఉత్సవాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నందుకు కమిటీ సభ్యులు, గ్రామస్థులు వారికి ధన్యవాదాలు తెలిపారు.





# లక్ష డప్పులు వెయ్యి గొంతులు సభకు ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అధినేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశానుసారం పార్టీలకతీతంగా 41వ డివిజన్ ఉర్సు గ్రామ కుల పెద్దలకు,వివిధ పార్టీ నాయకులకు మరియు డప్పు కళాకారులకు తెలియజేయునది.ఏమనగా ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సుప్రీంకోర్టులో తీర్పు వెలవడిన కారణంగా ఆయా రాష్ట్రాలే ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చుని తీర్పునిచ్చింది.ఈ తీర్పు విషయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తీర్పు ఇవ్వడం లేదు.ఈ విషయంలో మంద కృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ లక్ష డబ్బులు వెయ్యిల గొంతులు అనే నిదానంతో ముందుకు సాగుదాం అని పిలుపునివ్వడం జరిగింది.ఈ విషయంలో మన 41వ డివిజన్ మన కమిటీ హాల్ లో ఇవాళ సాయంత్రం 5 గంటల వరకు అందరం సమావేశం అవుదామని అందరికీ విన్నవించుకుంటున్నాను.కోట రాజు మాదిగ,ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకటనలో తెలిపారు.



# బెల్లం టీ పాయింట్ ప్రారంభం

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి, గ్రాండ్ విల్లా సమీపంలో బెంగళూరు హైవే రహదారి వద్ద బెల్లం చాయ్ పాయింట్ ను యజమాని సురేష్ ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మన సాక్షి గొంతుక తెలంగాణ బ్యూరో చీఫ్ రాజమోని రవీందర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, యువత స్వయంకృషి ద్వారా ఎదగాలని, తమకు తామే కొత్త అవకాశాలను సృష్టించుకోవాలని ప్రోత్సహించారు. ఆత్మన్భావం కలిగి పని చేయడం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆయన అన్నారు.సురేష్ తీసుకున్న ఆత్మనిర్భరమైన ముందడుగు అందరికీ ప్రేరణగా నిలుస్తుందని, ఆయనకు విజయాల కోసం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కొత్త టీ పాయింట్ స్థానికులకు ప్రత్యేకమైన రుచులు అందిస్తూ, త్వరలోనే విజయవంతమైన వ్యాపారంగా ఎదగాలని అందరూ ఆకాంక్షించారు.

# మాజీ సర్పంచ్ గండ్ర లక్ష్మమ్మను పరమర్శించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

ప్రజా గొంతుక/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

కేశంపేట మండలం కాకునూరు గ్రామ మాజీ సర్పంచ్ గండ్ర లక్ష్మమ్మను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆదివారం పరామర్శించారు. ఆయన స్వయంగా లక్ష్మమ్మ నివాసానికి వెళ్లి, ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు పాటిస్తూ, పౌష్టికాహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని ఆమెకు సూచించారు.ఈ సందర్భంలో మాజీ ఎమ్మెల్యే యాదవ్ తో పాటు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంజి రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమాదేవి కోటేశ్వర్, నాయకులు యాదగిరి రావు, జంగారెడ్డి, భూపాల్ రెడ్డి, జమాల్ ఖాన్, మురళీ, వెంకటేష్, రామకృష్ణ, శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన బీఆర్ఎస్ యువ నాయకులు వై. మురళీకృష్ణ యాదవ్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

కొందుర్గ్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ బీఆర్ఎస్ యువనాయకులు వై. మురళీకృష్ణ యాదవ్ ఆవిష్కరించారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ప్రణయ్ మర్డర్ కేసులో మరో ట్విస్ట్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )మిర్యాలగూడ:నల్లగొండ జిల్లా : జనవరి:12



నల్లగొండ జిల్లా 2018 లో మిర్యాలగూడ లోప్రణయ్ హత్య....ప్రధాన నిందితుడు సుభాష్ శర్మబెయిల్ మంజూరు కోసం నకిలీషూరిటీలు.....నకిలీ షూరిటీ పత్రాలు పెట్టిన్యాయస్థానాన్ని బురిడీ కొట్టించినముగ్గురు జాదూగాళ్ళు....నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన మిర్యాలగూడరూరల్ పోలీసులు....



# ఆర్థిక సహాయం అందజేసిన ముద్దసాని కిరణ్ రెడ్డి

వలిగొండ.జనవరి 12 ప్రజా గొంతుక ప్రతినిధి.

వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో ఇటీవల ప్రమాదశత్తు తాడి చెట్టు మీది నుండి పడి తీవ్ర గాయాలైన గుండల రమేష్ గౌడ్ ని పరామర్శించి వారికి 10,000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహా స్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు భిక్షపతి,సింగిల్ విండో వైస్ చైర్మన్ భిక్షపతి,మాజీ ఉప సర్పంచ్ విష్ణు చారి,మాజీ పాల సంగం ఛైర్మెన్ సురేందర్, సత్యరాములు,శేఖర్ రెడ్డి,మచ్చెందర్ మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మంజీరా వాటర్ కనెక్షన్ వాటర్ ట్యాంకును ప్రారంభించిన 13వ వార్డు కార్పొరేటర్ ధనగళ్ళ అనిత యాదగిరి

ప్రజాగంతుక బోడుప్పల్ డివిజన్ 12 జనవరి 25

బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని దేవేందర్ కాలనీలోని రాజీవ్ నగర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ల వద్ద కాలనీవాసుల కోసం మంజూర వాటర్ కనెక్షన్ వాటర్ ట్యాంక్ ను ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ గారు మాట్లాడుతూ 13 డివిజన్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చెప్పడం జరిగింది రానున్న రోజుల్లో మీ అందరి సహకారంతో మరిన్ని మంచి మంచి కార్యక్రమం చేపడతామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 13 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపురాములు మాట్లాడుతూ రానున్న రోజుల్లో నీటి ఎద్దటి నుండి సమస్య నుండి ఎదుర్కోవడానికి మీరు వాటర్ కనెక్షన్ ఏర్పాటు చేసినందుకు గాను ధన్యవాదాలు చెబుతున్నామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ అధ్యక్షులు సమ్మయ్య ముత్యాలు గఫూర్ నరేష్ ఇంకా డబుల్ బెడ్ రూమ్ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షుడు చెప్పల శ్రీధర్ సెక్రెటరీ అమరేందర్ గౌరవ అధ్యక్షులు బిక్షపతి మహిళలు యువకులు తదితరులు అందరు పాల్గొనడం జరిగింది






# జీవితంలో ఏది సాధించాలన్న దృఢ సంకల్పం ముఖ్యం

ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

చిలకనగర్ డివిజన్లో స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని డివిజన్లో స్వామి వివేకానంద యూత్ అధ్యక్షులు ఈరెల్లి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొని స్వామి వివేకానంద నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు స్వామి వివేకానంద ఒకే ఒక మాట చెబుతారు లే నిద్రలే నీ గమ్యాన్ని చేర వరకు విశ్రమించకు ఈ గొప్ప వాక్యం ద్వారా ప్రతి ఒక్కరు దాన్ని వారి యొక్క జీవితాలకు అన్వయించుకొని వారి వారి జీవితంలో గొప్ప అభివృద్ధి సాధించాలన్నారు .స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద అంటారు అలలు నాకు ఆదర్శం పడినందుకు కాదు పడి లేచినందుకు నాకు అదే ఆదర్శం అన్నారు. అదేవిధంగా టిఆర్ఎస్ సీనియర్ లీడర్ ఎడ్ల పరమేశ్వర్ మాట్లాడుతూ మనం స్వామి వివేకానంద అన్ని తరాల వారికి స్ఫూర్తిదాయకమన్నారు ఇంకా చిలకనగర్ డివిజన్ యూత్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద నాకు ఒక మార్గదర్శిఅని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో చిలకనగర్ డివిజన్ మాల సంఘం అధ్యక్షులు అలివెల్లి మహేందర్ గ్రామ పెద్దలు యువకులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



# స్థాయిని మరిచి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోం

ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి
భువనగిరి జనవరి 12 ప్రజా గొంతుక ప్రతినిధి

బిఆర్ఎస్ పార్టీ .నాయకులు స్థాయిని మరిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి.విమర్శలు చేస్తున్నారని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకుంటే తగిన బుద్ధి చెప్తామని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. హెచ్చరించారు. దాడులు ఎవరు చేసినా తప్పే అని ఆయన అన్నారు ఆదివారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి 100 ఎకరాల భూముల్లో వెంచర్ వేశాడని అందులో అసైన్ ల్యాండ్ భూమి కూడా ఉన్నాయని ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.నయీమ్ అనుచరులంతా టిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారన్నారు ధరణి పేరుతో వందల ఎకరాల భూమి కబ్జా చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీ దే అని ఆయన అన్నారు.

# భువనగిరిలో ఉద్రిక్తత బిఆర్ఎస్ నాయకులు అరెస్ట్

భువనగిరి జనవరి 12 ప్రజా గొంతుక ప్రతినిధి

శనివారం భువనగిరి జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎన్ఎస్ యు నాయకులు దాడి చేయడం తో బిఆర్ఎస్ నాయకులు ఆదివారం బందుకు పిలుపునివ్వడంతో పోలీసులు ఎక్కడికి అక్కడ అరెస్టు చేశారు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకున్నారు



# కార్మికులకు అండ.. కార్మిక సంక్షేమ సంఘం జెండా! హక్కులకై ఐక్యతా, ప్రతిఘటనా పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలికార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్

ప్రజా గొంతుక / రంగా రెడ్డి జిల్లా బ్యూరో





కార్మికులకు ఎక్కడ అన్యాయం జరిగినా, బాధితులు ఏ రంగంలో ఉన్నా వెంటనే స్పందించి వారి సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం ఏదైనా ఉంటే అది కార్మిక సంక్షేమ సంఘమని రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ అన్నారు. ఈ రోజు కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన సంవత్సర కేలండర్ ను షాద్ నగర్ పట్టణంలో టూ వీలర్, ఫోర్ వీలర్ మెకానిక్ లు మరియు డీజిల్ %డ% ఆటో ఎలక్ట్రిక్ మెకానిక్ కార్మికులు ఆవిష్కరించారు.కార్మిక సంక్షేమ సంఘం ఏర్పడినప్పటి నుంచి ప్రతీ సంవత్సరం కేలండర్‌ను ఒక వినూత్న పద్ధతిలో అన్నీ రంగాల ప్రముఖులు, కార్మికుల సమక్షంలో ఆవిష్కరించడం ఆనవాయితీగా ఉంది. ఈసారి మోటార్ ఫీల్డ్ కార్మికులు కేలండర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా కార్మిక, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం గా కార్మిక సంక్షేమ సంఘం ఉన్నదని చెప్పారు. ఆయన రాబోయే కాలంలో సంఘటిత మరియు అసంఘటిత రంగ కార్మికులు ఐక్యంగా తమ హక్కుల కోసం ప్రతిఘటన పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ప్రభాకర్ ఇంకా పేర్కొన్నారు, "కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తోంది. రాష్ట్రంలో కోడా ప్రభుత్వాలు కూడా యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయి. కార్మిక హక్కులను విఘాతం కలిగిస్తున్నాయి. ప్రైవేట్ పరిశ్రమలో స్థానికులకు 75% ఉపాధి అవకాశాలు కల్పిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం."ఈ కార్యక్రమంలో కార్మిక సంక్షేమ సంఘం నాయకులు బంటారం సుధాకర్ గౌడ్, నాచారం అశోక్ కుమార్ గౌడ్, రాఘవేందర్ రెడ్డి, టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు అశోక్ రెడ్డి, భాస్కర్, రాజేష్, ఫోర్ వీలర్, డీజిల్ మెకానిక్, ఆటో ఎలక్ట్రిక్, వీల్ అలైన్మెంట్ నాయకులు మఠం శ్రవణ్ కుమార్, ప్రవీణ్ కుమార్, మురళీ, హర్షవర్ధన్, మరియు సునీల్, రాజేష్, పవన్, జంగయ్య, అమీర్, పూర్ణ, మిర్యాల రమేష్, మామిడి శ్రీనివాస్, స్నేహ మిత్ర బృందం సభ్యులు వెంకటేష్ గౌడ్, సాంబశివ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఎఫ్ సి ఎన్ ఫౌండేషన్ లో అనాధలకు అన్నదానం ప్రజా గొంతుక / రంగా రెడ్డి జిల్లా బ్యూరో





కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు ఇతర నేతలు శ్యాంసుందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంలో, ఎఫ్ సి ఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాధలకు భోజనాలను అందజేశారు. పలువురు వృద్ధులకు భోజనాన్ని స్వయంగా వడ్డించారు. శ్యాంసుందర్ రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణ శివారులోని ఎఫ్ సి ఎన్ లో నిర్వహించబడినది. ఈ వేడుకల్లో ఆయన మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు, మరియు పెద్దఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని శ్యాంసుందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. పూల బొకేలు మరియు శాలువాలతో శ్యాంసుందర్ రెడ్డిని అభిమానంతో ముంచేత్తారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు తమ ఆత్మీయ అభిమానం వ్యక్తం చేస్తూ, శ్యాంసుందర్ రెడ్డి మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

# హీరో వెంకటేష్ పై కేసు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



హీరో వెంకటేష్,నిర్మాత సురేష్ బాబు, హీరో రానాలపై కేసు నమోదైంది.వెంకటేష్ వివాదాలకు దూరంగా ఉండే హీరో పూర్తిగా ప్రైవేట్ లైఫ్‌కే పరిమితం.బయట చాలా తక్కువగా కనిపిస్తారు.సినిమాలు, ఫ్యామిలీ,రామానాయుడు స్టూడియో అన్నట్టుగా ఉంటుంది.అలాంటి వెంకటేష్‌పై తాజాగా కేసు నమోదైంది.మరో రెండు రోజుల్లో ఆయన హీరోగా నటించిన సంక్రాంతికి వస్తున్నాం మూవీ విడుదల కానున్న నేపథ్యంలో ఆయనపై కేసు నమోదు కావడంఆశ్చర్యపరుస్తుంది.మరి వెంకటేష్ ఏంచేశాడు?వారిపై కేసు ఎందుకు నమోదైందనేది చూస్తే.ఫిల్మ్ నగర్‌లోని దక్కన్ కిచెన్ హొటల్ కూల్చివేత వివాదంగా మారింది.దీన్ని కూల్చేసింది దగ్గుబాటి ఫ్యామిలీనే. గతంలో ఎమ్మెల్యేల కొనుగోలు అంశంలో బాధితుడిగా ఉన్న నందకుమార్ కి చెందిన దక్కన్ కిచెన్ హొటల్ స్థలం విషయంలో దగ్గుబాటి కుటుంబంతో వివాదం నెలకొంది.ఇది తమది అని వెంకటేష్, సురేష్‌బాబులు,వారి ఫ్యామిలీ పట్టుపడుతుంది.కానీ మాది అని నందకుమార్ అంటున్నారు.అందులో హొటల్ కూడా రన్ చేస్తున్నారు. అయితే రెండేళ్ల క్రితమే లో జీహెచ్ఎంసీ సిబ్బంది, బౌన్సర్లతో కలిసి హొటల్‌ని పాక్షికంగా కూల్చేశారు.దీంతో కోర్ట్ ని ఆశ్రయించాడు నందకుమార్.నాంపల్లిలోని సిటీ సివిల్ కోర్ట్ ని ఆశ్రయించగా,ఈ కేసు పెండింగ్‌లో ఉంది.దీనిపై హైకోర్ట్ ని ఆశ్రయించగా,ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కోర్ట్ ఆదేశాలు జారీ చేసింది.హైకోర్ట్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ శనివారం హొటల్ మొత్తాన్ని కూల్చేశారు.దక్కన్ కిచెన్ హొటల్ కూల్చి వేతలో కోర్టు ఆదేశాలను పాటించని దగ్గుబాటి కుటుంబంపై ఎఫ్ ఐఆర్ నమోదు చేసి సమగ్ర విచారణ జరపాలని నాంపల్లిలోని 17వ నంబరు కోర్టు.ఫిలిం నగర్ పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది.

# కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలిసిపిఎం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)నాగార్జున సాగర్ నియోజక వర్గం: జనవరి:12




ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్లు రేషన్ కార్డుల అర్హులందరికీ ఇవ్వాలి. లబ్ధిదారులను గ్రామసభల్లోని ఎంపిక చేయాలి. రాజకీయ జోక్యంతో అర్హులకు ఇవ్వకపోతే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణఎన్నికల ముందర కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అన్నిటిని వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నిడమనూర్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీనుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర ఆరు గ్యారెంటీలు వాగ్దానం చేసి వంద రోజుల్లో అమలు చేస్తామని అధికారంలోకి వచ్చింది. కానీ సంవత్సరం గడిచిన ఉచిత బస్సు తప్ప ఏ ఒక్క హామీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. రైతు రుణమాఫీ,200 యూనిట్ల లోపు కరెంటు ఫ్రీ ,500 గ్యాస్ సిలిండర్ ఇంకా పూర్తి స్థాయిలో అమలు కాలేదని, రైతు భరోసా వ్యవసాయ కార్మికులకు 12వేలు నిరుద్యోగ భృతి ఇలాంటి హామీలు ఇంకా కార్యాచరణకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.హామీలు అమలు చేయమంటే డబ్బుల్లో లేవని సాకులు చెబుతున్నారని హామీలు ఇచ్చేటప్పుడు కాంగ్రెస్ నాయకులకు ఈ విషయం తెలియదా అని ప్రశ్నించారు.జనవరి 26 నుండి రైతు భరోసా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని అర్హులైన రైతులు అందరికీ ఇవ్వాలని కోరారు. కౌలు రైతుల సమస్యను కూడా పరిష్కరించాలని కోరారు. ఇప్పటికే ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, అన్ని రకాల పెన్షన్లు అర్హులందరికీ ఇవ్వాలని లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల్లోనే చేయాలని డిమాండ్ చేశారు.ఈ పథకాల అమలులో రాజకీయ జోక్యంతో అర్హులకు కాకుండా అనర్హులకు ఈ పథకాల అమలు చేస్తే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ కార్మిక పోరాటాలను, ప్రజా ఉద్యమాలను అర్థం చేసుకొని వాళ్ల సమస్యలు పరిష్కరించాలని అలా కాకుండా నిర్బంధాలతో ఉద్యమాలను ఆపాలని చూస్తే ప్రజలనుండి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.ఈ ప్రెస్ మీట్ లో సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్,మండల నాయకులు కోమండ్ల గురువయ్య, బాలనారాయణ,ముత్యాల కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# 163 వారాలుగా ఆదివాసులకు అన్నదానం చేస్తున్న లయన్ నీలి ప్రకాష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 163 వ వారం - కార్యక్రమంలో భాగంగా. చి"కొంబత్తిని పూజ్యశ్రీత జన్మదినోత్సవం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు పంపిన 5,000/-వితరణతో చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 250 మందికి ఉచిత భోజనాలు పెట్టడం జరిగింది. చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న పేదవారికి భరోసాగా ఉండేందుకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూండడమే గాక, గత 163 వారాలుగా ఈ వారాంతపు అన్నదానాలు నిర్వహిస్తున్నామని, ప్రతీ ఒక్కరూ కూడా ముందుకొచ్చి తమ వంతుగా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అన్నదాతలు కొంబత్తిని కుటుంబ సభ్యులతో పాటు సంస్థ సభ్యులు శిరిపురపు శివ,దొడ్డి తాతారావు,దొడ్డి సూరిబాబు,కొంగూరు నర్సింహారావు,దొడ్డి రమణారావు, పాశికంటి సంతోష్,పున్నం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన

డ్యాగల శ్రీనివాస్ ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం నాయకులతో పాటు మహిళా నాయకురాల్లతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశాన్ని జాగృతం చేయడమే కాకుండా యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసాల ద్వారా ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన ఖ్యాతి వివేకానంద కు ఉందని కొనియాడారు. తండ్రి విశ్వనాథ్ దత్త తల్లి భువనేశ్వరి దేవి ల సంతానమే స్వామి వివేకానంద అని అసలు పేరు నరేంద్రనాథ్ దత్త అని అతను జనవరి 12. 1963 లో కలకత్తాలో జన్మించారని అన్నారు. వివిధ దేశాలలో భారత దేశ చరిత్ర గురించి ఎన్నో ఉపన్యాసాలు ఇవ్వడం జరిగిందని భారతదేశ భారతదేశం ప్రాచీన ఉన్నత్యాన్ని మళ్ళీ పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద ఒకరిని పేర్కొన్నారు. వివిధ దేశాలకు చెందిన వారు ఆయన ఉపదేశాలతో ఎంతో మంది అతనికి శిష్యులు కావడం జరిగిందని తెలిపారు. నువ్వు ఏమనుకుంటున్నావో అలాగే ఉంటావు కానీ మిమ్మల్ని మీరు బలహీనంగా భావిస్తే మీరు బలహీనంగానే ఉంటారు మీరు బలంగా భావిస్తే మీరు బలంగానే ఉంటారు అనే గొప్ప సందేశాన్ని సమాజానికి ఇచ్చారని స్వామి వివేకానంద చేసిన సేవలకు గుర్తింపుగా 1984లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం గా ప్రకటించడం జరిగిందని తెలిపారు. స్వామి వివేకానంద లేవండి మేల్కొండి గమ్యం చేరేవరకు విశ్రమించకండి అన్న ప్రేరణాత్మక పిలుపు నేటికీ యువతకు పూర్తిదాయకమని అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ వరంగల్ జిల్లా మరియ నర్సంపేట నియోజకవర్గ యువతి యువకులందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి గాదెగోని బిక్షపతి గౌడ్, చెన్నారావుపేట మండల అధ్యక్షురాలు బండి విజయ, మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల శ్రీదేవి, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మి లతో పాటు చెన్నారావుపేట మండల హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (జనవరి 12)




హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో వివేకానంద 161వ జయంతి ఉత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు శాయంపేట ఎస్సై పరమేశ్వర్,బిజెపి భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వంగాల నారాయణరెడ్డి వివేకనంద స్వామి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ స్వామి వివేకానంద నరుడే నారాయణుడని మానవసేవే మాధవ సేవయని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తిని కొనియాడారు.యువశక్తి అనునది అను శక్తి కంటే బలమైనదని యువజన చైతన్యమే లక్ష్యంగా యువత యొక్క భాగస్వామ్యాన్ని దేశ అభివృద్ధికి బాటలు వేసేలా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహానుభావుడని, నేటి యువత అతని సూక్తులను ఆదర్శంగా తీసుకొని ప్రపంచ గుర్తించేలా ఎదగాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,బిజెపి నాయకులు,గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

ముఖ్య అతిథిగా పాల్గొన్న మేయర్, టి పి సి సి ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ సంఘాల అధ్యక్షులు రాపోల రాములు. ప్రజా గొంతుక బోడుప్పల్ డివిజన్ 12 జనవరి 2025





బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 23 వ డివిజన్ కార్పొరేటర్ రసాల వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బోడుప్పల్ మేయర్ అజయ్,మాజీఎమ్మెల్యేసుధీర్ రెడ్డి ,టిపిసిసి ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ ,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ, డిప్యూటీ మేయర్ స్రవంతి కిషోర్ లు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బోడుప్పల్ డివిజన్ పరిధిలో ప్రతి కార్పొరేటర్ కు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి అందరికీ అందించడం జరిగింది,కొంతమంది వాడారు కొంతమంది వేరే రకం వాడారు కానీ రసాల వెంకటేష్ మాత్రం తన సొంత ఖర్చులతో కాలనీకి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అనేది చాలా గొప్ప విషయం, ప్రజలు మనకు ఓట్లు వేసి గెలిపించారు వారి సమస్యలు తీర్చడం ప్రజా నాయకులుగా మన బాధ్యత అన్నారు నిజంగా పార్టీలతో సంబంధం లేకుండా నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసే రసాల వెంకటేష్ దమ్మున్న లీడర్ అని కొనియాడారు. బోడుప్పల్ డివిజన్లో రెండు సమస్యలు అలాగే ఉన్నాయిఅందులో (1)వాక్కు బోర్డు సమస్య (2 దళితులకు కేటాయించిన భూములు ఈ రెండు సమస్యలు అలాగే ఉండిపోయాయి. ఈ రెండు సమస్యల కొరకు బోడుప్పల్ సీనియర్ నాయకులు రాపోలు రాములన్న గారితో గాని, ఇంచార్జ్ వజ్రష్ యాదవ్ బృందం ముఖ్యమంత్రితో మాట్లాడడానికి చొరవ తీసుకోవాలని అవసరమైతే నేను కూడా మీతో పాటు ముఖ్యమంత్రి కలవడానికి వస్తానని ఈ సమస్యను పరిష్కారం చేయాలని కోరుకుంటున్న అన్నారు. కేవలం ఇంకా నాలుగు సంవత్సరాలు మాత్రమే నేను పదవిలో ఉంటానని తర్వాత ఎలక్షన్లో పోటీ చేయను అన్నారు.రాపోలు రాములు మాట్లాడుతూ నా మనసుకు నచ్చిన వ్యక్తుల్లో రాసాల వెంకటేష్ ముందు వరుసలో ఉంటారు అన్నారు .ప్రజా సమస్యలపై ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తీరుస్తూ నిజమైన నాయకుడు అన్నారు. ఇంకా బోడుప్పల్ మేయర్ అజయ్ గురించి మాట్లాడుతూ యువకుడు చదువుకున్నవాడు వాళ్ల పదవి చాలా కాలం తక్కువైన గతంలో ఉన్న మేయర్ల కంటే ఎంతో మెరుగైన పనిని సాధించారన్నారు. మేడిపల్లి సిఐ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికి సెక్యూరిటీ అనేది చాలా అవసరం అలాంటిది రాశాల వెంకటేష్ గారు 200 ఏర్పాటు చేయడం అనేది చాలా గొప్ప విషయమని అలాగే ప్రతి కాలనీ అధ్యక్షులు సభ్యులు కూడా మీ మీ కాలనీకు సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఎందుకంటే సీసీ కెమెరా ద్వారా క్రైమ్ రేట్ అనేది చాలా ఫాస్ట్ గా రిజల్ట్ రాబట్టొచ్చు అన్నారు. ఇంకా ఈ రోజుల్లో యువత కు తల్లిదండ్రులు మార్గదర్శకంగా ఉండాలని తల్లిదండ్రులు ఏ విధంగా ఉంటే పిల్లలు అలాగే ఉంటారు. ఎన్ని కష్టాలు ఏర్పడిన సరే వారిని ఉన్నత చదువులు చదిపించి సన్మార్గంలో పెట్టాలని అన్నారు. ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న చదివే లక్ష్యం చదివే మార్గం చదువుతూ అన్ని సాధ్యమని తన పాట ద్వారా సభ ప్రాంగణంలో అందరికీ ఒక మార్గదర్శనం చేశారు. ఒక వ్యక్తి యువకుడు ముసలివాడిగా మారవచ్చు కానీ వారి విజ్ఞానం అనేది ఎప్పుడు గొప్పగా నిన్ను నిలబెడుతుందని తన పాట ద్వారా అందరికి మార్గదర్శం చేశారు. బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ అందరికీ స్వామి వివేకానంద జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ 200 కెమెరాల ఏర్పాటు చేయడం అనేది చాలా గొప్ప విషయమని అలాగే మా బోడుప్పల్ కౌన్సిల్ పరిధిలో కూడా మెయిన్ మెయిన్స్ సెంటర్ల వద్ద సీసీ కెమెరా ఏర్పాటుకు సంబంధించిన ఆర్డినెన్స్ త్వరలోనే రూపొందిస్తున్నామని అలాగే కొన్ని ఏరియాలో యువత డ్రగ్స్ కు మద్యానికి బానిసవుతున్నారని అలాంటి యువత కు పోలీసులు కొంత స్పెషల్ కేర్ తీసుకొని వాళ్లలో కొంత మార్గదర్శకం చేయాలని కోరారు. మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ గారు మాట్లాడుతూ సీసీ కెమెరా అనేది ప్రతి ఇంటికి ఒక సైనిక్ లాగా పనిచేస్తుందని ఇలాంటి గొప్ప కార్యక్రమం చేపట్టిన రాష్ట్రాల వెంకటేష్ గారికి మనస్పూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాం అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు యువకులు మహిళలు పోలీసు సిబ్బంది పాత్రికేయ మిత్రులు తదితరుల పాల్గొనడం జరిగింది.

## భౌతిక దాడులతో గులాబీ సైనికులనుభయపెట్టలేరు.దొడ్డి తాతారావు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు తీవ్రంగా ఖండించారు.ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజా సమస్యలు పక్కనబెట్టి ప్రజా వ్యతిరేక కార్యక్రమలు చేస్తూంది ప్రజలకు ఇళ్లు కట్టించకుండా హైడ్రా పేరు చెప్పి పేదల ఇళ్లు కూల్చడం లగచర్ల రైతుల భూములను లాక్కోవడం రైతులకు రూపాయలు15000 వేలు రైతు భరోసా విద్యార్థులపై కేసులు ఆటో డ్రైవర్లుకు 12000 వేలు అనే సమస్య ప్రశ్నిస్తున్నారు.అని కె.టి.ఆర్ పై అక్రమ కేసు బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలపై దాడులు చేసి ప్రజల దృష్టిని పక్క దారి పట్టించటకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక కేసులు దౌర్జన్యాలు చేస్తున్నారు. ఏన్ని కేసులు పెట్టిన ఏన్ని దౌర్జన్యాలు చేసిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బయపడరు. ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని దొడ్డి తాతారావు తెలిపారు.



## సీఎంఆర్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట జనవరి 12

హనుమకొండ జిల్లాశాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 24 మంది సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ.7,03,500 విలువైన చెక్కులను నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు కార్యక్రమంలో ఎంపీడీవో ఫణి చంద్ర కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుదిపాల బుచ్చిరెడ్డి,పరకాల వైస్ మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి,చల్ల చక్రపాణి చిందం రవి, మారేపల్లి క్రాంతి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అలిశెట్టి ప్రభాకర్ - వర్ధంతి:

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

అక్షరం నా ఆయుధం ...మరణం నా చివరి చరణం కాదు ...నా కవితలతో మళ్లీ జన్మిస్తానుకరీంనగర్లో జన్మించిన కల్లోలం అంతా కటిక పేదరికమే ... కష్టాల కడలిలో కనుచూపుమేరలో కనికరం లేని సమాజపు పోకడలపై కసితో చిందించిన వాక్యాలే కవితలరూపంలో తట్టి లేపిన ఉద్యమ తరంగం చితికిన బతుకుల చిత్రలేఖనం .. ఆకాశమంతా ఆకలిలో చందమామ లాంటి అన్నం మెతుకు కంటికి ఆనదు కడుపు నింపదు పొదుపుగా గడిపే పేదల జీవితాలపై ఫోటోగ్రఫీ అలిశెట్టి ప్రభాకర్ బయోగ్రఫీ!!

ఇట్లు,
రేఖల ప్రభాకర్
డి ఈ ఈ

## భౌతిక దాడులతో గులాబీ సైనికులను భయపెట్టలేరు.

తుమ్మల వెంకటరెడ్డి. వలిగొండ జనవరి 12 ప్రజా గొంతుక ప్రతినిధి.



యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని వలిగొండ.బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి. తీవ్రంగా ఖండించారు.ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజా సమస్యలు పక్కనబెట్టి ప్రజా వ్యతిరేక కార్యక్రమలు చేస్తూంది ప్రజలకు ఇళ్లు కట్టించకుండా వృద్ధులకు పెన్షన్లు మంజూరు చేయకుండా గ్రామాలు రేషన్ కార్డులు ఇవ్వకుండా.బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలపై దాడులు చేసి ప్రజల దృష్టిని పక్క దారి పట్టించటకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక కేసులు దౌర్జన్యాలు చేస్తున్నారు. ఏన్ని కేసులు పెట్టిన ఏన్ని దౌర్జన్యాలు చేసిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బయపడరు. ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని తుమ్మల వెంకట్ రెడ్డి అన్నారు



## క్రీడా పోటీలతోనే ఆరోగ్యం తీగల....

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 12 చిక్కిరి.శ్రీకాంత్



మహేశ్వరం నియోజకవర్గం మరియు మండల కేంద్రం పరిధిలో గల పెండ్యాల గ్రామంలో స్వామి వివేకానంద 23వ రాష్ట్ర స్థాయి కబడ్డీ ఛాలెంజ్ కప్ 2025 పోటీలను ప్రారంభించిన మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి .మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ లోని పెండ్యాల గ్రామంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని నవ భారతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వామి వివేకానంద 23వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను తీగల కృష్ణారెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తీగల పాల్గొని ముందుగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందేల శ్రీరాముల్ యాదవ్, గ్రామస్తులు నాయకులు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, బహుమతులు అందజేత

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (జనవరి 12)

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం సూర్య నాయక్ తండాలో ఆదివారం తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు జై గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ పోటీలో మహిళలు విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు మొదటి బహుమతిగా మాలోతు రేణుక 1000 రూపాయలు గెలుచుకోగా ద్వితీయ బహుమతి జరుపుల ప్రియాంక కు 500 రూపాయలు ఇవ్వడం జరిగింది మిగతా మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొన్న అందరికీ టిఫిన్ బాక్సులు గ్రామ పెద్దల చేత అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకం

స్వామి వివేకానంద 23వ రాష్ట్ర స్థాయి కబడ్డీ ఛాలెంజ్ కప్ 2025 పోటీలను ప్రారంభించిన – శ్రీరాములు అందెల
ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 12 మహేశ్వరం చిక్కిరి.శ్రీకాంత్





మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ లోని పెండ్యాల గ్రామంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని నవ భారతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వామి వివేకానంద 23వ రాష్ట్రస్థాయి కబడ్డీ ఛాలెంజ్ కప్ 2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా... మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని ముందుగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ యువత స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని, యువత దేశానికి వెన్నుముక వారు సాధించలేనిది ఏదీ లేదు అని స్వామి వివేకానంద మాటలను స్ఫూర్తిగా తీసుకొని లక్ష సాధనలో అంకితభావంతో మనమందరం ముందడుగులు వేయాలని కోరుతూ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, అలాగే అందరికీ ముందస్తు భోగి మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మహేశ్వరం మండల కేంద్రంలో మాజీ ఎంపిటీసీ సభ్యులు పోతర్ల సుదర్శన్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివేకానంద జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, మహేశ్వరం మండల్ మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, బిజెపి జిల్లా కార్యదర్శి యాదయ్య, జిల్లా బీజేవైఎం అధ్యక్షులు యాదిష్, మాజీ సర్పంచ్ శంకర్, శ్రీధర్ రెడ్డి, దేశ్యా నాయక్, మనోహర్, మంత్రి ముత్యం, నవ భారతి యూత్ క్లబ్ సభ్యులు మదిలాపురం మహేందర్ రెడ్డి, జైతారం రాజశేఖర్ రెడ్డి, పరమేష్, బిజెపి, బిజెవైఎం నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిలుట్ల గ్రామంలో ముగ్గుల పోటీలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 12:



మెదక్ జిల్లా.శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలు గ్రామంలోని ఆడపడుచులకు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్, వారి మిత్రబృందం మరియు రాఘవ రెడ్డి కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి ఈ ముగ్గుల పోటీలలు సెలక్షన్ చేయడానికి నర్సాపూర్ నుండి స్పెషల్గా సెలక్షన్ టీం వచ్చి సెలెక్ట్ చేయడం జరిగింది.మొదటి బహుమతి కుట్టు మిషన్ సంద్ర రాములు కూతురు మానస రెండవ బహుమతి మిక్సీ బుర్ర శ్రీవాణి, మూడవ బహుమతి రైస్ కుక్కర్ జనుముల గణేష్ గారి కూతురు జాను రెడ్డిపల్లి లక్ష్మి హాట్ బాక్స్ గెలుపొందడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మిడాల ప్రభు, సంద్ర లక్ష్మయ్య, బెస్త కృష్ణయ్య, బండారి నగేష్ బెస్తా ముత్యాలు గుర్రాల బాలేష్ పిల్లి మధు, కర్ణాకర్ రెడ్డి, బొమ్మిడాల శంకర్, పెద్దపులి సతీష్ దినేష్ రెడ్డి, బాసంపల్లి నరసింహులు, గాండ్ల ఆంజనేయులు కమ్మరి వినయ్, పిల్లి సుధాకర్ బుర్ర వినయ్ సంద్ర విష్ణు, బెస్త శ్రీకాంత్ మస్కురి కన్నయ్య బబ్బురి శివ, పిల్లి అరవింద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ యువకులు గ్రామ ఆడపడుచులు పాల్గొనడం జరిగింది.

# గిరిజన ఆదివాసి సమ్మేళన మహా సభ ను జయప్రదం చేయండి..!

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నాగార్జునసాగర్ నియోజకవర్గం : జనవరి :12



గిరిజనులంతా సంఘటితం కావాలి....గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రమావత్ దినేష్ నాయక్..! ముఖ్యఅతిథిగా హాజరుకానున్న భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు..!నాగార్జున సాగర్ఈనెల 19వ తేదీన గిరిజన, ఆదివాసి సమ్మేళన సభ విజయవాడ వేదికగా నిర్వహిస్తున్నట్లు గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రమావత్ దినేష్ నాయక్ తెలిపారు. ఆదివారం నాగార్జునసాగర్లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో గోడపత్రికలు, కరపత్రాలు విడుదల చేశారు... అనంతరం ఈ సందర్భంగా గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రమావత్ దినేష్ నాయక్ మాట్లాడుతూ... అట్టడుగున నివసిస్తున్న గిరిజనులంతా ఏకమై ఐక్యమత్యంతో ఉండి సంకటితం కావాలన్నారు. మన హక్కులను కాపాడుకునేందుకు మనమే ఉద్యమించాలన్నారుగిరిజన ప్రజా సమాఖ్య, గిరిజన విద్యార్థి సమాఖ్య జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే గిరిజన ఆదివాసి సమ్మేళన సభ జయప్రదం చేయాలని ఆయన గిరిజనులకు పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్, ఏపీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకర్రావు, సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ కేరళ ఐజి లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్ మరియు ప్రముఖ నేతలు హాజరవుతున్నారన్నారు. అదేవిధంగా గిరిజన సంస్కృతి సంప్రదాయాలతో గిరిజన కళాబృందం చే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. గిరిజన ప్రజల జీవన ప్రమాణం స్థాయిని పెంచే లక్ష్యంతో గిరిజనుల ఆత్మగౌరావానికై జరిగే గిరిజన ఆదివాసి సమ్మేళన సభకు వేలాదిగా గిరిజన ఆదివాసిలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిపిఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ సర్దార్ నాయక్, రాష్ట్ర నాయకులు జటావత్ వెంకటేష్ నాయక్, దిరావత్ రమేష్ నాయక్, జటావత్ భూరో నాయక్, గోలియా నాయక్, జటావత్ భరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గోవిందపూర్ గ్రామంలో త్రాగునీరు బావి ఏర్పాటు

ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (జనవరి 12)



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని గోవిందాపూర్ గ్రామంలో తాగునీటి బావిని ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజలు పూలతో పూలమాలలతో కాంగ్రెస్ నేతలు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు తాగునీటికి ఇబ్బంది పడుతున్నందున ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రూ.2.20 లక్షల వ్యయంతో బావిని, మోటర్ ను ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అన్ని విధాలుగా పూర్తి భరోసా ఇస్తుందని గత ప్రభుత్వం వాగ్దానాలు చేసి మరిచిపోతే కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు పథకాలలో ఆరు కూడా అమలు చేసే విధంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ యువరైతు పురస్కారం

ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా ఉత్తమ యువ రైతు పురస్కారం అందుకున్న ఇమ్మడి ప్రవీణ్ పటేల్
ప్రజా గొంతుక, ప్రతినిధి మహేశ్వరం జనవరి 12 చిక్కిరి శ్రీకాంత్




జూబ్లీహిల్స్ రూట్స్ కాలేజీ ఆడిటోరియంలో ఘనంగా యువ రైతు పురస్కార కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రొపెసర్ కోదండరాం చేతులమీదుగా ఉత్తమ యువ రైతు పురస్కారం అందుకున్న ఇమ్మడి ప్రవీణ్ పటేల్స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువ దినోత్సవం సందర్భంగా సేవ్ గ్లోబల్ ఫార్మర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ రైతు పురస్కార కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం అమీర్ పేట్ గ్రామానికి చెందిన ఇమ్మడి ప్రవీణ్ పటేల్ ఉత్తమ యువ రైతు పురస్కారం అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం,రూట్స్ కాలేజీ అధినేత భిక్షపతి పడాల పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్రం నుంచి వివిధ జిల్లాల వచ్చిన యువ రైతులకు పురస్కారాలు అందజేశారు.ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ యువ రైతులు సంఘటితం అయి కొత్త రకపు వ్యవసాయాన్ని చేయాలని సూచించారు.భిక్షపతి పడాల మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భావి తరాలకు శుభ పరిణామం అని సందేశం వ్యక్తం చేశారు.సేవ్ గ్లోబల్ ఫార్మర్స్ అధ్యక్షుడు రవీందర్ ర్యాడ మాట్లాడుతూ దేశమంటే మట్టి ,మనుషులు మాత్రమే కాదు యువకులు,రైతులు అని,యువకులు రైతులుగా మారి వ్యాపార దోరణిలో బంగారాన్ని పండిస్తే మన దేశం విశ్వ గురువుగా మారుతుంది ఆశాభావం తెలియజేశారు.సంస్థ ఉపాధ్యక్షుడు ఆర్మూర్ శ్రవణ్ మాట్లాడుతూ దేశానికి వెన్నుముక రైతు, యువ రైతులంతా జై జవాన్, జై కిసాన్ అనే నినాదం తో ముందుకు సాగాలని పిలుపు నీ ఇచ్చారు, అలాగే జనవరి 12 తేదీని కేంద్ర ప్రభుత్వం యువ రైతు దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.బీసీ రాష్ట్ర యువ నాయకుడు రాజేష్ శామీర్ పెట్ మాట్లాడుతూ యువకులు సరైన దిశలో నడవాలని కోరారు.ఈ కార్ర్యమంలో పురస్కారాలు పొందిన యువ రైతులు ముఖ్య అతిథులతో వారి వ్యవసాయం గురించి చర్చ గోష్టి చేయటం విశేషం

# ఆత్మీయ కలయికకు తరలిరండి ... సీ ఎం సెక్యూరిటీ అధికారి, అడిషనల్ సూపరిడెంట్ చెరుకు వాసుదేవ రెడి

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



ఆత్మీయ కలయికకు పూర్వ విద్యార్థులు తరలిరావాలని సీఎం సెక్యూరిటీ అధికారి, అడిషనల్ సూపరిడెంట్ చెరుకు వాసుదేవ రెడ్డి కోరారు. ఆదివారం సుల్తానాబాద్ పట్టణంలో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1981%-%82 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కార్యక్రమానికి సంబందించి ఆహ్వాన కమిటీతో పాటు పలు కమిటీల నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఈనెల 19వ తేదీన మండలంలోని బొంతకుంటపల్లిలోని విజయ ఏసీ గార్డెన్స్లో నిర్వహించడం జరుగుతుందని వివరించారు. 42 సంవత్సరాల తర్వాత కలుస్తున్న బ్యాచ్ కావడంతో కుటుంబసభ్యులందరు హాజరుకావాలని ఆహ్వాన పత్రం వాట్సప్ గ్రూపును తయారుచేసి ఆహ్వానించినట్లు వివరించారు. చదువు చెప్పిన గురువులను ఆహ్వానించి ఘనంగా సన్మానిస్తామని తెలిపారు. 18 మంది సహచరులు అనేక కారణాలతో మృతి చెందారని వారికి శ్రద్ధాంజలి ఘటించడంతో పాటు మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజ మల్లు, బీ ఆర్ ఎస్ నాయకులు పారుపల్లి వైకుంతపతిలకు శ్రద్ధాంజలి ఘటిస్తామని తెలిపారు. 1981%-%82 ఎస్సెస్సీ బ్యాచ్లో మొత్తం 144 మంది సభ్యులుండగా 88 మందికి సన్మానం చేయడం జరుగుతుందని తెలిపారు. 19న జరిగిన కార్యక్రమానికి 1981%-%82 బ్యాచ్ సభ్యుడైన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరుకానున్నట్లు తెలిపారు. ఆహ్వాన కమిటీకి చైర్మన్గా గాజుల రాజమల్లు, అధ్యక్షులుగా పారుపల్లి వెంకట ఉమాపతి, ఉపాధ్యక్షులుగా చెరుకు రాధాకృష్ణారెడ్డి, బిరుదు సంజీవ్ కుమార్, కొలిపాక సురేందర్, అమిరిశెట్టి మధుమతి, నర్సింగరావు, ప్రధాన కార్యదర్శిగా సాదుల సుగుణాకర్, కోశాధికారిగా సిలువేరి తిరుపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అమీరిశెట్టి తిరుపతి, సహాయ కార్యదర్శులుగా చెరుకు రమేష్ రెడ్డి, కందుకూరి శ్రీదేవి, పూసాల మనోహర్, లెక్కల నరోత్తం రెడ్డి, నల్ల రవీందర్ లు నియామకమయ్యారు.

# క్రీడాకారులకు బహుమతులు అందజేసిన పినపాక ఎమ్మెల్యే పాయం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం సింగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ముద్దులగూడెంలో కే.బి.ఎస్ సహకారంతో నిర్వహించిన క్రికెట్,వాలీబాల్.ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసి క్రికెట్ ఫైనల్ లో గెలుపొందిన బయ్యారం టీం కి 20,000 వేలు సెకండ్ ప్రైజ్ ముద్దులగూడెం టీం కి 10,000 వేలు మారేయూ వాలీబాల్ ఫస్ట్ ప్లేస్ పాండురంగాపురం 20,000 వేలు సెకండ్ ప్లేస్ బయ్యారం 10,000 థర్డ్ ప్లేస్ ముద్దులగూడెం 5,000 వేలు. ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలు ఫస్ట్ ప్లేస్ వై.కుమారి 5000 వేలు, సెకండ్ ప్లేస్ కె.వైష్ణవి 3,000 వేలు, థర్డ్ ప్లేస్ వై.శ్రీదేవి 2,000, ఫోర్త్ ప్లేస్ పి.మౌనిక 1,000 రూపాయలు ప్రైజ్ మనీ అందజేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం ఎమ్మెల్యే పాయం ని శాలువాతో సత్కరించిన పినపాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రీడాకారులు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు పాయం మాట్లాడుతూ ఇంత ఘనంగా ఎటువంటి ఇబ్బందులు గొడవలు లేకుండా క్రీడలను నిర్వహించిన మేనేజ్మెంట్ వారిని అభినందించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులకు అండగా ఉంటుందని యువత చెడు మార్గంలో పోకుండా విద్య క్రీడల్లో ప్రాథమిక చూపాలని క్రీడలు ఆడడం వలన ఆరోగ్యం మానసిక ఉల్లాసము కలుగుతుంది తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులుపాయం వెంకటేశ్వర్ల ఈ యొక్క కార్యక్రమానికి బయ్యారం ఎస్సై రాజకుమార్,పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు,యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి ప్రీమియర్ లీగ్ విజేత మహేందర్ ముదిరాజ్

మొదటి విజేత చాపల మహేందర్ ముదిరాజ్, రెండవ విజేత అఫ్రోజ్ ఖాన్ టీం
కీర్తిశేషులు.... మాజీ ఎంపీటీసీ మాజీ ఉపసర్పంచ్, జెల్లా శ్రీశైలం జ్ఞాపకార్థకంగా ఈ యొక్క టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 12 చిక్కిరి శ్రీకాంత్





రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన సంక్రాంతి ప్రీమియర్ లీగ్ ని నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మొదటి విజేతగా చాపలి మహేందర్ ముదిరాజ్, రెండవ విజేతగా అఫ్రోజ్ ఖాన్ విజేతలుగా గెలుపొందడం జరిగింది ఈ కార్యక్రమానికి మొదటి బహుమతిగా.... జెల్లా బాల్ రాజ్ 10000 రూపాయలు అందజేయడం జరిగింది రెండవ బహుమతి 5000 రూపాయలు ఆయిల మహిపాల్ గౌడ్ అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఎండి నహీమ్ ఖాన్... మరియు జెల్లా.బాల్ రాజ్, ఆయిల మహిపాల్ గౌడ్, మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది దాతలకు... విజేతలు మరియు టీం సభ్యులందరూ కలిసి సన్మానం నిర్వహించడం జరిగింది



# వేయి గొంతులు లక్షల డప్పులు

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 12 చిక్కిరి శ్రీకాంత్

కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రథయాత్రను కర్ణాటక సరిహద్దు మండలం బషీరాబాద్ కేంద్రం నుంచి ప్రారంభించడం జరిగింది...కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళామండలి జాతీయ అధ్యక్షులు ఎన్ వై. అశోక్ మాదిగ, ఎంఎస్ పి ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మద్దిలేటి మాదిగ, ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ, ఎంపిఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రాంచందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున మాదిగ,బచ్చలకూరి స్వామి మాదిగ, ఎం.కె ఏం నాయకులు రాంచందర్,గజ్జల ప్రవీణ్ మాదిగ,అంజి,మల్కప్ప, ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ,కిష్టయ్య, ఎంఎస్ పి నర్సింహులు,స్వామి దాసు,జగదీశ్, సూర్యప్రకాష్,డప్పు జగన్, భారత్,కే నర్సింహులు తదితరులు పాల్గొన్నారు... గట్టగల్లప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి,తెలంగాణ

# అప్పులు మరొకవైపు వడ్డీలు కట్టలేక ఆత్మహత్య

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ పోరండ్ల సుమలత ఇచ్చిన దరఖాస్తు మేరకు ఆమె భర్త పోరండ్ల రాజు 37 అప్పుల బాధ భరించలేక ఒకవైపు వడ్డీలు కట్టలేక హమాలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ కుటుంబ అవసరాల నిమిత్తం అనారోగ్య సమస్యల కారణంగా అప్పు తెచ్చుకొని వడ్డీలు పెరిగి తిరిగి చెల్లించలేని పరిస్థితుల్లో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన ఎంజీఎం హాస్పిటల్ కు తరలించారు చికిత్స పొందుతూ మరణించినట్లు డాక్టర్లు చెప్పారు అతనికి కుమారుడు కూతురు భార్య సుమలత ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు




# ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

యువతకు స్ఫూర్తి ప్రదాత మార్గదర్శి భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దశదిశలా చాటిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలోఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు భార్గవ్ ,పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గోశిక వినయ్ కుమార్, ఆవుల యేసు,గోలీ శ్రీను, బత్తుల యశ్వంత్, అయిటిపములు మల్లికార్జున, అవిరెను రాజు,గోశిక స్వామి బడుగు శ్రీరాములు, గోశిక బాలనర్సింహా, గోశిక నర్సింహా, గోశిక రవి, బడుగు కృష్ణ, గుర్రం పాండురంగ, కర్నాటి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

# నాగారం గ్రామాన్ని మండల కేంద్రంగా మార్చాలి

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నాగారం గ్రామాన్ని మండల కేంద్రం చేయాలి తెలంగాణ శ్రీనివాస్ నాయక్ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న నాగారం పరిసర ప్రాంతాలను కలుపుకొని మండల కేంద్రం ఏర్పాటుకు సహకరించాలని సామాజిక జాతీయ భావం గల నికార్సైన ఉద్యమనేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ మానుకోట మాజీ శాసనసభ్యులు ముఖ్యమంత్రి వర్యుల ముఖ్య సలహాదారులు శ్రీ వేం నరేందర్ రెడ్డి ని సవినయంగా విన్నవించారు నాగారం ఏడు కుంటలు పెద్ద చెరువు వట్టే వాగు సుమారు 2000 లా ఎకరాల పోడుభూమి జలసిరి సంపదలతో ప్రత్యేకంగా కాకతీయ గ్రామీణ బ్యాంక్ ఏర్పాటు చేసుకొని వర్ధిల్లిన గ్రామం నేడు వలసలతో నిరుద్యోగంతో దుర్భర దరిద్రానికి అభివృద్ధికి ఆమడ దూరంలో విలివేయబడ్డ గ్రామంగా మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారుప్రభుత్వ పరిపాలన కొరకు అన్ని రకాల భవనాలకు ప్రభుత్వ భూమి ఉందని నాగారంను మండల కేంద్రం కై ప్రతిపాదనలు చేయాలని వేడుకోగా వారు సానుకూలంగా స్పందించారని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ తెలిపారు



# యువతకు స్ఫూర్తి దాత మార్గదర్శకులు వివేకానంద స్వామి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి లో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఇట్టి కార్యక్రమము లో జిట్ట కృష్ణ యాదవ్, చికురి వెంకటేష్, గడ్డం రాజారత్నం, చింతల గణేష్, రావుల ముత్యాలు, రావుల లింగస్వామి, కొయ్యడ లింగస్వామి అంతటి లింగస్వామి, నాని, ఉదయ్, జిట్ట జనార్ధన్, మొదలగువారు పాల్గొన్నారు



# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో వివేకానంద 161వ జయంతి ఉత్సవాలను బీజేపీ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు, ఏఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జానకిరామ్ చౌహన్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకనంద స్వామి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం గర్వాంగా ఉందని అన్నారు.స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ స్వామి వివేకానంద నరుడే నారాయణుడని మానవసేవే మాధవ సేవయని చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తిని కొనియాడారు.యువశక్తి అనునది అను శక్తి కంటే బలమైనదని యువజన చైతన్యమే లక్ష్యంగా యువత యొక్క భాగస్వామ్యాన్ని దేశ అభివృద్ధికి బాటలు వేసేలా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహానుభావుడని పేర్కొన్నారు.నేటి యువత అతని సూక్తులను ఆదర్శంగా తీసుకొని ప్రపంచ గుర్తించేలా ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులు,పార్టీ కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ మెమోరియల్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

20, 21 వసంతాల వెనుక దాగిన స్నేహం నేడు ఆహ్వానిస్తుంది. అక్షరాల అలింగనంతో నిత్యం ప్రకాశించే ఈ జ్యోతులకు కుసుమ వందనాలు.చిన్ననాటి స్నేహితులు ఒకే చోట పదవ తరగతి చదువుకొని కొంతమంది ఉద్యోగాలలో స్థిరపడగా మరి కొంతమంది వ్యాపారం ఇతర రంగాలలో కొనసాగుతున్నారు.ఆదివారం గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని నెహ్రూ మెమోరియల్ హై స్కూల్ 2004 విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది.విద్యార్థులు ఆత్మీయ పలకరింపులు అలింగణాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన నాటి ఉపాధ్యాయులను శాలువాలతో పూలమాలలతో సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా పలకరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో గుర్రం వెంకన్న, గై రాజు, కొమ్ము రమేష్, కుటుంబాలకు సీఎం ఆర్ చెక్కులను అందజేసిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బక్కి అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ అన్వర్, బొడ్డుపల్లి యాదగిరి, చెన్న రెడ్డి, ఉప్పల లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, కొమ్ము కార్తిక్, కోర లక్ష్మణ్, వీరన్న ,మలోత్ సూర్య, మహమ్మద్ అఫ్జల్, మహమ్మద్ హమీద్, తదితరులు పాల్గొన్నారు

# వివాహ మహోత్సవ వేడుకకు ఆహ్వానం

మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి మరియు కార్తీక్ రెడ్డికి వివాహ మహోత్సవ వేడుకకు ఆహ్వానము ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 12 చిక్కిరి శ్రీకాంత్





మహేశ్వరం మరియు శంషాబాద్ వాసులు కలిసి.. శంషాబాద్ కౌన్సిలర్ మహమ్మద్ జాంగిర్ ఖాన్ కుమారుడు ఇర్ఫాన్ ఖాన్ వివాహానికి రావాలని మాజీమంత్రి సబితా ఇంద్ర రెడ్డి కి మరియు కార్తీక్ రెడ్డికి శుభలేఖను అందజేశారు ఈ యొక్క కార్యక్రమంలో శంషాబాద్ కౌన్సిలర్ మహమ్మద్ జహంగీర్ ఖాన్, రమణారెడ్డి, మహమ్మద్ నయీం ఖాన్, గని ఖాన్, ఎంఎ హుస్సేన్, తాకి ఖాద్రి, అదిల్, ఆసిఫ్, సలీం, తదితర ముఖ్య నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు. నలుగురు మావోయిస్టులు మృతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు. నలుగురు మావోయిస్టులు మృతి భూపాలపట్నం, మద్దేడు ప్రాంతాల్లో ఆపరేషన్ చేపట్టిన క్రమంలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు ఈ ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి ఘటనాస్థలిలో పెద్దఎత్తున ఆయుధాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు వివరాలు తెలియాల్సి ఉంది.

# మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో వివేకానంద 161వ జయంతి ఉత్సవాలను బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు,ఏఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జానకిరామ్ చౌహన్,రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొలుసని శ్రీధర్ రెడ్డి,బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హరికృష్ణ,ఘనంగా నిర్వహించారు.తర్వాత పలువురు గ్రామ ముఖ్య నాయకులు,యువతతో కలిసి వివేకనంద స్వామి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ స్వామి వివేకానంద నరుడే నారాయణుడని మానవసేవే మాధవ సేవయని చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తిని కొనియాడారు.యువశక్తి అనునది అను శక్తి కంటే బలమైనదని యువజన చైతన్యమే లక్ష్యంగా యువత యొక్క భాగస్వామ్యాన్ని దేశ అభివృద్ధికి బాటలు వేసేలా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహానుభావుడని పేర్కొన్నారు.నేటి యువత అతని సూక్తులను ఆదర్శంగా తీసుకొని ప్రపంచ గుర్తించేలా ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మహిళ అధ్యక్షురాలు సౌమ్య రెడ్డి,రాఘవేందర్ గౌడ్,గ్రామ ముఖ్య నాయకులు,యువకులు,వివిధ పార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



ప్రజా గొంతుక
సోమవారం 13 జనవరి 2025

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/జనవరి 12




చిన్నంబావి మండలం బేక్కెం గ్రామంలో జెడ్ పి ఎచ్ ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థులు 2004-2005 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఇరవై సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం ఆదివారం, బేక్కెం గ్రామం జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో హృదయపూర్వకంగా కలుసుకోవడం జరిగింది. ఇక్కడ విద్యానభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్న అందరు హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. పాఠశాల హెచ్ఎం ఆధ్వర్యంలో పూర్వపు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశాన్ని ప్రారంభించారు. విద్యార్థులు తమకు విద్యను బోధించిన ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, అటెండర్, లను సన్మానించి మూమెంటోలు అందజేయడం జరిగింది. అదేవిధంగా ప్రతిష్టాత్మకమైన జ్ఞాపకాలను పునరుద్ధరించడానికి పాత స్నేహితులతో మళ్లీ సంబంధం కలుపుకోవడానికి ఆసక్తిగా ఉందనీ అదేవిధంగా పూర్వ విద్యార్థుల ప్రతిభను, స్ఫూర్తిని ప్రదర్శించే సాదర స్వాగతం మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభమైన సభ విద్యార్థులు, ఉపాధ్యాయుల,తో నిండిపోయింది. పూర్వ విద్యార్థులు తమ ప్రయాణాల, గురించి జీవితాల, ను రూపొందించడంలో పాఠశాల పోషించిన కీలక పాత్ర గురించి హృదయపూర్వక ప్రసంగాలను పంచుకున్నారు. పాత ఛాయాచిత్రాల అందరినీ స్మృతి పథంలోకి తీసుకువెళ్లింది, సంతోషం అభిమాన భావోద్వేగాలను రేకెత్తించింది. ఈ సమ్మేళనంలో ఆటలు, ఆడుతూ పాటలు, పాడుతూ సమూహ కార్యకలాపాలు, కొనసాగించారు. అనంతరం గొప్ప విందు కూడా జరిగింది, ఈ సమ్మేళనానికి హాజరైన వారందరు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. పునఃకలయిక బంధాలను పటిష్టం చేసింది, భాగస్వామ్య చరిత్ర, మరియు విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. ఉపాధ్యాయులు మాట్లాడుతూ 2004-2005 సంవత్సరం పూర్వపు విద్యార్థుల సమ్మేళనానికి కృషిచేసిన విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

అదనపు కలెక్టర్ పి రాంబాబు ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని అదనపు కలెక్టర్ పి, రాంబాబు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం మున్సిపాలిటీ కార్యాలయం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వివేకానందుని చిత్రపటానికి ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ యువత వివేకనంద అడుగుజాడల్లో నడవాలని ఆయన మాటలే యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. యువత వివేకానందుని సందేశాలు విన్నంత మాత్రాన సరిపోదని వాటిని యువత ఆచరించాలని తెలిపారు. విద్యార్థులు ధైర్యంగా ఉండి సంఘ సేవ చేయాలన్నారు. భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని వారిని ఉత్తేజితుల్ని చేయడం ద్వారానే జాతి భద్రంగా ఉంటుందని వివేకానందుడు ప్రవచించారని వారు గుర్తు చేశారు. సెలవు రోజుల్లో ఒక గంట పాటు విద్యార్థులను సమీకరించి వారిచే వివేకానందుడి గురించి మాట్లాడించాల ని తద్వారా వ్యక్తిత్వ వికాసం తో పాటు సామాజిక పరిజ్ఞానం పెంపొందుతుందన్నారు. అనంతరం వివేకానందుడి వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. మిమిక్రీ ఆర్టిస్ట్ నరేందర్ దేవరకొండ వివేకానంద మీద రచించి పాడిన పాట ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమళ్ళ అన్నపూర్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, జిల్లా యువజన క్రీడా అధికారి రామ్ చందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, ఉత్సవ కమిటీ అధ్యక్షులు అంగిరేకుల నాగార్జున, ప్రధాన కార్యదర్శి నాగవెల్లి ప్రభాకర్, కోశాధికారి పర్వతం శ్రీధర్, ఉపాధ్యక్షులు డాక్టర్ కర్ణాకర్ రెడ్డి, తళ్ళమల హసేన్, చలమల నరసింహ, గజ్జల వెంకటరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, గౌస్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

/ వరకాంతం జంగారెడ్డి శ్రీ ఆదిమహా విష్ణు దేవాలయ చైర్మన్ ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని శ్రీ ఆదిమహా విష్ణు దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి అన్నారు. ఆదివారం నాడు చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ యువత వివేకనంద అడుగుజాడల్లో నడవాలని ఆయన మాటలే యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. యువత వివేకానందుని సందేశాలు విని వాటిని యువత ఆచరించాలని తెలిపారు. విద్యార్థులు ధైర్యంగా ఉండి సంఘ సేవ చేయాలన్నారు. భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని వారిని ఉత్తేజితుల్ని చేయడం ద్వారానే జాతి భద్రంగా ఉంటుందని వివేకానందుడు ప్రవచించారని వారు గుర్తు చేశారు. సెలవు రోజుల్లో ఒక గంట పాటు విద్యార్థులను సమీకరించి వారిచే వివేకానందుడి గురించి మాట్లాడించాల ని తద్వారా వ్యక్తిత్వ వికాసం తో పాటు సామాజిక పరిజ్ఞానం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సురుగు శ్రీను గట్టు సుధాకర్ పన్నాల రాజురెడ్డి బొమ్మ మైసయ్య రసాల జంగయ్య దాచపల్లి మనోహర్ గుప్తా జంగం శ్రీనివాస్ రెడ్డి కోయిగూర బాబు అత్తాపురం వెంకట్ రెడ్డి సురుగు మల్లేష్ బొమ్మ సాలయ్య వరకాల దానయ్య డబ్బికార్ జ్ఞానేశ్వర్ పులిగిల్ల రామాచారి జమ్మల్ల రాములు ఆదిమూలం శ్రీను పున్న యాదగిరి బొమ్మ తిరుమల్ దేవరపల్లి వెంకటేశం కోయిగూర రాజేష్ పినింటి నవీన్ రెడ్డి బిట్టు రాము తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెకుంటలో మన తెలంగాణ ఆటో యూనియన్ రోడ్డు భద్రత అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):మన తెలంగాణ ఆటో యూనియన్







గొర్రె కుంట రోడ్డు భద్రత వారోత్సవాలు పురస్కరించుకొని అవగాహన సదస్సు జరిగింది రోడ్డు భద్రత వారోత్సవాల సదస్సులో సీఐ మహేందర్ గారుముఖ్యఅతిథిగా వచ్చినారు అలాగే గొర్రె కుంట గ్రామ పెద్దలు మరియుగ్రామ యువత పాల్గొన్నారు సభాధ్యక్షులు మన తెలంగాణ ఆటో యూనియన్ అధ్యక్షుడు నలగంటి బంగారి ఆధ్వర్యంలో జరిగింది ఇందులో భాగంగా మా ఆటో యూనియన్ కష్టసుఖాలు అలాగే ఆటో యూనియన్ పర్పస్ సంఘం గురించి చెప్పినాను లైసెన్సులు లేని వారికి లైసెన్సులు ఇప్పించగలరు అని చెప్పినాము సీఐ మా సమస్యలకు స్పందించి మాకు లైసెన్స్ ఇప్పిస్తానని హామీ ఇచ్చినారు.సీఐ మాట్లాడుతూ రోడ్డు భద్రత విషయాలు అలాగే గ్రామంలో జరిగే మంచి చెడు విషయాలు తెలుసుకొని చెప్పగలరని చెప్పినారు సిఐ మా గ్రామానికి రావడం వలన మా ఆటో డ్రైవర్ల అందరూ చాలా సంతోషపడ్డారు ఇందులో పాల్గొన్న ఆటో డ్రైవర్లు ఆటో యూనియన్ అధ్యక్షుడు నలిగింటి బంగారి జన్ను సుమన్ చుంచు ప్రవీన్ కేదాసి జయబాబు పోలె పాక అభిలాష్ ల్యాదల దయానంద్ తలుగుల అనిల్ నలగంటి బాబు చెక్క దేవేందర్ కన్నాల రవి చుంచు రమేష్ జన్ను ఆనందం జన్ను అనిల్ కందుల తానేష్ కందుల హరీష్ గడ్డం అనిల్ గడ్డం రంజిత్ మైదం కిషన్ ల్యాదల్ల జాన్ ఈ కార్యక్రమంలో అందరూ డ్రైవర్లు పాల్గొన్నారు.

# 33వ వార్డులో నాయకులు మీలా వంశీ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

సాంస్కృతిక సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి ప్రజా గొంతుక న్యూస్,(జనవరి 12) సూర్యాపేట:




సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని 33వ వార్డు యువ నాయకులు మీలా వంశీ స్వాతి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 33వ వార్డు గణేష్ చౌరస్తా లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు మీలా వంశీ స్వాతి సౌజన్యంతో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన పలువురు వార్డు ప్రముఖులు మాట్లాడుతూ కనుమరుగైపోతున్న వివిధ పండుగల విశిష్టతను, మన సాంప్రదాయాలను ముందు తరం వారికి అందించాలని అన్నారు. సూర్యడు మకర రాశిలోకి ప్రవేశించే రోజును ప్రజలు మజర సంక్రాంతి గా జరుపుకుంటారని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు విశిష్టతను తెలిపేలా ముగ్గుల పోటీలను నిర్వహించటం అభినందనీయమని అన్నారు. అనంతరం నాయకులు మీలా వంశీ మాట్లాడుతూ వార్డులో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ వేడుకలు, సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తనను రాబోయే మున్సిపల్ ఎన్నికలలో మున్సిపల్ కౌన్సిలర్ గా గెలిపించగలరని విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి వేడుకలలో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా పెద్దిరెడ్డి భారతి, చల్లా భారతి, పద్మలీలలు వ్యవహరించారు. పోటీల అనంతరం ప్రథమ బహుమతి విజేత కళ్యాణి, ద్వితీయ బహుమతి పావని, తృతీయ బహుమతి శ్రీదేవి గెలుపొందారు. విజేతలకు చీరెలు అందజేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు కొండపల్లి సాగర్ రెడ్డి, పెద్దిరెడ్డి రాజా, ఇండ్ల ధనమూర్తి, గుడిపూడి వెంకటేశ్వర రావు,దండ రవి, నర్సి రెడ్డి, చారి, శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ రెడ్డి లు , వార్డు మహిళలు పాల్గొన్నారు.

# సంక్రాంతి ముగ్గుల పోటీలు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో శ్రీ సీత రామచంద్ర స్వామి దేవాలయం వద్ద ఆదివారం నాడు మహిళలకు సంక్రాతి పండుగ సందర్బంగా వరకాంతం అమృతమ్మ సురేందర్ రెడ్డి ల సహకారంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు దేవాలయ చైర్మన్ దాచపల్లి మనోహర్ గుప్తా తెలియజేశారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి ఉత్తమ ముగ్గులను గుర్తించి విజేతలను ఎంపిక చేశామని ఆయన అన్నారు. మొదటి బహుమతి కోయిగూర లావన్య రెండవ బహుమతి కొండ ధనలక్ష్మి మూడవ బహుమతి కీర్తన ను ఎంపిక చేసి వారికీ నగదు బహుమతి అందజేశారు. గ్రామ మహిళలు ఉల్లాసంగా ఉత్తెజంగా అధిక సంఖ్యలో పాల్గొని రంగు రంగుల రంగవల్లులతో ముగ్గులు వేసి తమ ప్రతిభను చాటారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను శ్రీ ఆదిమహా విష్ణు దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి, గ్రామ పెద్దలు బూడిద దేవేందర్ రెడ్డి సురుగు శ్రీను అందజేశారు. ఈ కార్యక్రమంలో పన్నాల రాజు రెడ్డి బొమ్మ మైసయ్య దోనూరు వెంకట్ రాంరెడ్డి బొమ్మ రాములు డబ్బికార్ జ్ఞానేశ్వర్ బొమ్మ తిరుమల్ అత్తాపురం వెంకట్ రెడ్డి కొండ భారతయ్య రసాల జంగయ్య జంగం శ్రీనివాస్ రెడ్డి కోయిగూర బాబు సురుగు మల్లేష్ పున్న యాదగిరి పులిగిల్ల రామాచారి పులిగిల్ల శ్రీనివాస్ చారి సిలివేరు రమేశ్ రేవెల్లి సత్యనారాయణ బొమ్మ సాలయ్య వరకాల దానయ్య బిట్టు రాము పినింటి నవీన్ రెడ్డి

# దేవాలయ నిర్మాణానికి 51వేలు విరాళం

ఘనపుర్ లో నిర్మాణంలో ఉన్న శివరామలింగేశ్వర దేవాలయానికి 51వేల రూపాయల విరాళం అందజేసిన తిర్మలాపూర్ జెసిఐ ఫౌండేషన్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఘనపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న శివ రామలింగేశ్వర దేవాలయానికి 51 వేల రూపాయలు విరాళామంద చేసిన తిరుమలాపూర్ గ్రామానికి చెందిన అచ్చన్న కుమారుడు శ్రీనివాస్ గౌడ్. ఈ సందర్భంగా జెసిఐ ఫౌండేషన్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆలయ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని అన్నారు. నా వంతుగా గుడి నిర్మాణానికి 50 యొక్క వేల రూపాయలు ఇవ్వడం నా అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ప్రతి ఒక్క హిందూ మేలుకోవాలి హిందు ధార్మిక దేవాలయాలని పరిరక్షించినప్పుడే మన సంస్కృతి సాంప్రదాయాలు ముందుకు సాగుతాయని తెలిపారు. అవి మన భావి తరాలకు అందించే విధంగా ఉంటాయని కొనియాడారు. గోశాల శివాల నిర్మాణం చాలా మంచి హార్లాదకరమైన వాతావరణంలో నెలకొల్పడం శుభసూచకం అన్నారు. ఈ గుడి అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయలక్ష్మి వేణుగోపాల్ గౌడ్,పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్,రాఘవేంద్ర చారి, వెంకటయ్య,శేఖర్,రాములు, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో రైతు మృతి

ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట

(జనవరి12)



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మాదం కొమురయ్య అనే పాలేరు అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్సై పరమేశ్వర్ తెలిపారు వివరాల్లోకి వెళ్తే పత్తిపాక గ్రామంలో మాదం కొమరయ్య అనే వ్యక్తి గత పది సంవత్సరాలుగా పిన్నింటి కిషన్ రెడ్డి కి పాలేరుగా పనిచేస్తున్నాడు శనివారం సాయంత్రం కిషన్ రెడ్డి మరియు కొమురయ్య పొలం వద్ద మోటర్ వేయడానికి వెళ్ళగా ప్రమాదవశాత్తు కొమురయ్యకు కరెంట్ షాక్ తగిలింది గమనించిన కిషన్ రెడ్డి ఎత్తుకొని బయటికి తీసుకురాగా అప్పటికే మృతి చెందాడని తన భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పంచనమైన నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామని ఎస్ఐ తెలిపారు.



# వేలాల గిరి ప్రదక్షిణ సందర్భంగా ప్రతి నెల ఆర్టీసీ బస్సు సౌకర్యము.

గిరి ప్రదర్శన కమిటీ సభ్యులు కర్ణ కంటి రవీందర్ రాజేష్ శర్మ
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా

జైపూర్ మండలం ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన వేలాల మల్లన్న ఆలయానికి రేపు ఆరుద్ర నక్షత్రం రోజున జరగబోయే వేలాల గిరి ప్రదక్షణ సందర్భంగా ప్రయాణికుల భక్తుల సౌకర్యార్థమని మంచిర్యాల ఆర్టీసీ వారు బస్ బస్సు సౌకర్యం కల్పించినారు మంచిర్యాల బస్టాండ్ నుండి ఉదయం 7:30కు బస్ బయలుదేరును,తిరుగు ప్రయాణం కోసం మధ్యాహ్నం 1:30 గంటలకు వేలాల నుండి మంచిర్యాల కు బయలుదేరును అని ఆర్టీసీ సీఐ దేవపాల ప్రకటించారు ఇట్టి సదవకాశాన్ని మంచిర్యాల చుట్టూ పక్కల ప్రాంతాల భక్తులు వినియోగించుకోగలరని తెలియజేసినారు



# జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి

టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ ఎండి సాజిద్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన సబితా ఇంద్రారెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 12 చిక్కిరి శ్రీకాంత్

ఆర్కే పురం డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ మైనారిటీ యువనాయకులు ఎం.డి సాజిద్ పుట్టిన రోజు సందర్భంగా. డివిజన్ అధ్యక్షులు పెండ్యాల నగేష్ మరియు మహిళల నాయకురాల్లు,నాయకులతో కలిసి మీర్పేట్ జిల్లెల గూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి లిసబితా ఇంద్రారెడ్డి అమ్మని కలిసి ఆశీస్సులు తీసుకున్న..సాజిద్ అన్నగారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు మీరు నిండునూరేళ్లు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాని కోరుకుంటూ..



# ప్రాథమిక పాఠశాలకు ప్రింటర్ వితరణ

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/జనవరి 12:-

ఈరోజు గడ్డబస్వాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు ప్రింటర్ పూర్వ విద్యార్థి శ్రీకాంత్ గారు మరియు వారి మిత్రులు జాతియ యువజన దినోత్సవం సందర్భంగా వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు వివేకానంద స్పూర్తి తో పాఠశాల అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తూన్న వారిని అభినందించి సత్కరించడం జరిగినది . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేష్, కరుణాకర్, గ్రామ మాజీ సర్పంచ్ మందడి సత్యారాణి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పీజేఆర్ జయంతి వేడుకలు...

ఘనంగా నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ నేతలు శేరిలింగంపల్లి ప్రతినిది జనవరి 12 (ప్రజాగొంతుక) :



పేద ప్రజల నాయకుడు పీజేఆర్ అని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.ఆదివారం మాజీ సీఎల్పీ లీడర్ దివంగత .పి.జనార్ధన్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని గంగారాంలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రవి కుమార్ నాయి ఆధ్వర్యంలో పీజేఆర్ విగ్రహానికి ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్ నియోజకవర్గ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీజేఆర్ శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు.తెలంగాణ కోసం మరి ముఖ్యంగా అప్పటి ఖైరతాబాద్ నియోజకవర్గంలో భాగమైన శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఆయన %ు% చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు,పీజేఆర్ తో తమకున్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు,తాము రాజకీయంగా ఎదగడానికి ముఖ్య నాయకులు పీజేఆర్ ముఖ్యపాత్ర పోషించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,నాయకులు రవి కుమార్ నాయి,కట్ల శేఖర్ రెడ్డి,మన్నెపల్లి సాంబశివరావు,సౌందర్య రాజన్,సుధాకర్,శ్రీను,ప్రభాకర్,యాదయ్య,ఇస్మాయిల్ ఖాన్,హమీద్,రాజేందర్ ముదిరాజ్,జవీద్,సుదర్శన్,సదీక్,ప్రవీణ్,నర్సింహ,విష్ణు కుమార్,చిన్న,శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ ఉపధ్యక్షులు నితిన్ గౌడ్,జనరల్ సెక్రటరీ శివానంద్ రెడ్డి,చందనగర్ డివిజన్ అధ్యక్షులు మధు కుమార్,నందా కుమార్, పెంటయ్య,షేక్ వాలి,భిక్షపతి,హనీఫ్,సౌందర్య రాజన్,భారత్,మాణిక్యం, ఎన్.ఎస్.యు.ఐ చందనగర్ అధ్యక్షులు చంద్రమౌళి,మహిళలు పార్వతి,శాంత తదితరులు పాల్గొన్నారు..

# ఫాతిమా నగర్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ లో గెలిచిన ధర్మసాగర్ టీం

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి ప్రసాద్:



కాజీపేట మండలం ఫాతిమా నగర్ సెయింట్ గాబ్రియల్ పాఠశాల మైదానంలో జన్ను థామస్ డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ ఎలుకతుర్తి మాజీ ప్రెసిడెంట్ స్మారకార్థం రెండవ వర్ధంతి సందర్భంగా ఫాతిమానగర్ లో వారి కుమారులు జన్ను ఇవన్స్ జన్ను మార్టిన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ క్రికెట్ టోర్నమెంటులో భాగంగా ఫాతిమానగర్ ధర్మసాగర్ జట్లు ఫైనల్ లో తలపడగా ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ గ్రామానికి చెందిన కెప్టెన్ పుట్ట ప్రశాంత్ జట్టు విజయం సాధించడం జరిగింది. ఫైనల్ తుది మ్యాచ్ లో ధర్మసాగర్ జట్టుకు చెందిన తరుణ్ 50 పరుగులు తీసి బొడ్డు ప్రభుదేవ్ నాలుగు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు.ఈ కార్యక్రమంలో పుట్ట సుధాకర్ లోడీ సంస్థ పొన్నం శ్రీనివాస్ ఏం డి ఎస్ డెంటల్ భద్రకాళి హాస్పిటల్ హొటల్ గ్రాండ్ గాయత్రి ధర్మసాగర్ క్రికెట్ టీం సభ్యులు బొడ్డు ప్రభుదేవ్ గబ్బెట అగస్టీన్ తరుణ్ మనోజ్ అనిల్ కొట్టే అవినాష్ యాదగిరి చైతన్య కుమార్ పుట్ట ప్రదీప్ శ్రీకాంత్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



15 ఏళ్ల తరువాత బాల్యమిత్రులు ఒక చోట కలుసు కోవడం చెప్పుకోలేని మధుర అనుభవం. ఆదివారం ఏనుభాముల స్టేజి వద్ద ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్లో స్థానిక ప్రతిభ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 2009?2010 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయంగా పలుక రించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సూరికంటి భిక్షం రెడ్డి, నర్సిరెడ్డి, యాదగిరి, శ్రీనివాస్, వెంకన్న, మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవా న్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గురు వులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థీ వివిధ వృత్తుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ ఆనంద జీవితాన్ని గడుపుతు న్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. అనంతరం గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సూరికంటి బిక్షం రెడ్డితో పాటు ఉపాధ్యాయులు నర్సిరెడ్డి,యాదగిరి ,వెంకన్న , శ్రీనివాస్ , లతో పాటు పూర్వ విద్యార్థి,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసిన విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించే బాలికల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని మునుగోడు మండల కేంద్రంలోని బీసీ బాలికల గురుకుల విద్యాలయాన్ని జనవరి 2న ఆకస్మికంగా సందర్శించారు.ఆరోజు పాఠశాలలో ప్రతి గదిని పరిశీలించగా బాలికలు పలు సమస్యలను ఎమ్మెల్యే రాజ గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు ఈ సమస్యను గుర్తించిన వెంటనే ఇచ్చిన హామీ ప్రకారం తన సొంత నిధులతొ 12 ఎల్ఈడీ విద్యుత్ దీపాలు, 25 ఫ్యాన్ లను బహుకరించారుపాఠశాల విద్యార్థులు ఎంతో ఆనంధం వ్యక్తం చేస్తు మా పాఠశాలపై ఎమ్మెల్యే రాజ గోపాల్ రెడ్డి సహాయ, సహకారాలు ఎల్లపుడు ఉండాలని కోరుకుంటూ పాఠశాల తరుపున ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహాత్మాజ్యోతి బాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సంధ్యా రాణి, స్టాఫ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్,(జనవరి 12) సూర్యాపేట :



జిల్లా కేంద్రం సమీపంలోని దురాజ్ పల్లి వివేకానంద విజ్ఞాన నిలయం గురుకుల ఉన్నత పాఠశాలలో 1996-2002 విద్యా సంవత్సరాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని తిరుమల గ్రాండ్ హొటల్ లో ఘనంగా నిర్వహించారు. రెండు దశాబ్దాల తరువాతతర్వాత ఒకచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. స్నేహితులంతా తాము జీవితంలో స్థిరపడ్డ తీరు తెలుసుకొని ఒకరినొకరు అభినందించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆడుతూ పాడుతూ రోజు మొత్తం సరదాగా గడిపారు.నాడు విద్యాబుద్దులు చెప్పి నేడు జీవితంలో తాము ఉన్నతంగా ఏదిగేలా తీర్చిదిద్దిన నాటి ఉపాధ్యాయులు హెచ్ఎం గోపాలకృష్ణ, టీచర్లు శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణరెడ్డి, మల్లారెడ్డి, మొండికత్తి శ్రీనివాస్,పిన్నం రవి, అబ్దుల్లా, మనోహర్, మాధవి లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సునీల్, సుధాకర్, సైదులు, పవన్, శ్రీకాంత్, రాధిక, ఫరీదా, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు భోగీ శుభాకాంక్షలు తెలిపిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిది జనవరి 12 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు ప్రజాప్రతినిధులకు ,కార్పొరేటర్లకు, నాయకులకు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, అధికారులకు, అనాధికారులకు, మిత్రులకు, శ్రేయాభిలాషులకు బంధుమిత్రులు, కుటుంబ సభ్యులతో కలిసి మీరు ఆనందోత్సాహల మధ్య భోగి పండగను జరుపుకోవాలాని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ భోగి శుభాకాంక్షలు తెలిపారు. భోగి నాడు తెల్లవారుజామునే లేచి భోగిమంటలు వేయడం ఆనవాయితీ అని ఆవు పేడతో తయారైన పిడకలు, మామిడి, రావి, మేడి చెట్ల అవశేషాలు, తాటాకులు లాంటివి భోగి మంటల్లో వేస్తారు అని. అంతే కాకుండా ఇంట్లోని పాత వస్తువులను కూడా భోగి మంటల్లో వేస్తుంటారని అంటే పనికిరాని చెత్త ఆలోచనలకు స్వస్తి పలికి.. కొత్తమార్గంలోకి పయనించాలని దీని అర్థమని గాంధీ తెలిపారు.భోగి పండగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# సంక్రాంతి ముగ్గులు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉంద్రుగొండ అభివృద్ధి కమిటీ చైర్మన్ ప్రముఖ వైద్యులు డాక్టర్ పూర రామ్మూర్తి యాదవ్
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



సంక్రాంతి ముగ్గులు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉంద్రుగొండ అభివృద్ధి కమిటీ చైర్మన్, ప్రముఖ వైద్యులు డాక్టర్ పూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సంక్రాంతి ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగ అని ఆయన అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సూర్యాపేట పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. సూర్యాపేట పట్టణంలోని 33 వ వార్డులో డాక్టర్ రామ్మూర్తి యాదవ్ , ఆయన సతీమణి న్యాయవాది పూర గాయత్రి ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో వార్డుకు చెందిన మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా పూర గాయత్రి, చల్లా శ్రుతి, హైమ, కౌన్సిలర్ నామా అరుణ వ్యవహరించారు. మహిళలు వేసిన ముగ్గులలో మొదటి బహుమతి గా 5000/- విలువైన పట్టుచీర, రెండవ బహుమతి 3000/- పట్టు చీర, తృతీయ బహుమతి 2000/- విలువ గల పట్టుచీర ను డాక్టర్ రామ్మూర్తి గాయత్రి యాదవ్ కుమార్తె నేహ ఆధ్వర్యంలో బహుకరించారు. మిగిలిన విజేతలకు చల్లా శ్రుతి ఆధ్వర్యంలో బహుమతులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, కౌన్సిలర్ లు షఫి వుల్లా, వెలుగు వెంకన్న, గుడిపూడి వెంకటేశ్వర రావు, గట్టు

# ఘనంగా 162 వ స్వామి వివేకానంద జయంతి

ప్రజా గొంతుక పెబ్బేరు



పెబ్బేరు పట్టణ కేంద్రంలోని స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. పెబ్బేరు ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి అఫ్రోజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేనినైనా సాధించగలననే ఆత్మవిశ్వాసాన్ని ఒక వ్యక్తితో కలిగించడం కన్నా మించిన సాయం లేదన్నారు. వివేకానంద అందుకఆ మహానుభావుడి పుట్టినరోజును ఏటా జాతీయ యువజన దినోత్సవం నిర్వహించుకుంటున్నాం అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ జనరల్ సెక్రెటరీఆమెర్, ఎంఐఎం పార్టీజయింట్ సెక్రెటరీ మస్తాన్, ఎంఐఎం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయరాజ్, సలాం, హాజీ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీం వర్ధంతి ని అధికారికంగా ప్రకటించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు

ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోండ్రు ప్రసాద్

ప్రజా గొంతుక జనవరి 12 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి:ఆదివాసీ ఉద్యమ వీరుడు గోండు బొబ్బిలి అమరజీవి పోరాట యోధుడు మహనీయుడు కొమరం భీం జయంతి,వర్ధంతి ని అధికారిక గా నిర్వహిస్తాం అని ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి ఆదివాసీ ల తరుపున ధన్యవాదాలు తెలియజేసిన ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోండ్రు ప్రసాద్.ఈ సందర్భంగా ఆదివాసీల ఏళ్ల నాటి కల నెరవేరిందని ఎన్నో ఏళ్ల నుండి ఆదివాసీ సంఘాలు భీం వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని గత ప్రభుత్వాలకు వినతి పత్రాలు ఇచ్చి డిమండ్ చేశారని.ఇప్పుడు చిరకాల కల ఈ రోజు నెరవేరిందని అన్నారు.ఆదివాసీ సమాజం తరపున ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఖానాపుర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్,అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అలగే ఎస్టి నియోజకవర్గ ఎమ్మెల్యేలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.



# వ్యక్తిత్వ నిర్మాణమే ప్రగతికి సోపానం

శ్రీనివాస్ గౌడ్ చెదురుపల్లి కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రం పెద్ద గేట్ అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో స్వామి వివేకానందుని జయంతి సందర్భంగా చెదురుపల్లీ శ్రీనివాస్ గౌడ్ జేసీఐ జూనియర్ ఛాంబర్ ఇంటర్ నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతలో ఉన్న ప్రజ్ఞాని వెలికి తీయాలని ప్రతి పనిలో ముందు ఉండాలని,సోషల్ రెస్పాన్సిబిలిటీలో పాలు పంచుకోవాలని కోరారు.చదువుతో పాటు సామాజిక స్పృహ,జాతీయ భావంతో పాటు సేవ కార్యక్రమాలు చేపట్టాలని వికారాబాద్ జిల్లా యువతను కోరారు.జేసీఐ ముఖ్య ఉద్దేశం (18సం ల నుండి 40 సం" రాల) యువతను ప్రోత్సహించడం వారి భవితను ముందుకు తీసుకెళ్లడం మరియు ప్రపంచ దేశాల యువకులను ఒక దగ్గర చేర్చడం.మనము మనతో పాటు ఇతరులను ప్రగతిలోకి తీసుకురావడం మరియు జాతీయ భావం వంటి కార్యక్రమాలు కులకచర్లలో జరిగిన స్వామి వివేకానందుని జయంతి వేడుకల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.






# నిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది జనవరి 12 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ పి జనార్దన్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..పిజెఆర్ కార్మిక నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా పనిచేశారని అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి అనునిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడు పిజెఆర్ గారని, దానికి తోడు తన రాజకీయ జీవితం ఎందరికో ఆదర్శంగా నిలిచిందని నిరుపేదలకు కూడు, గూడు ఎంత అవసరమో గుర్తించి పాపిరెడ్డి నగర్ లో కూడు, గూడు కల్పించిన మహనీయుడని కొనియాడుతూ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పాపిరెడ్డి నగర్ లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, కే రమేష్, గోపాల్ యాదవ్, బస్వరాజ్, ఎస్ పి రెడ్డి, ఎం కొండల్ రెడ్డి, కుమార్, కుటుంబ రావు, సైదులు కాశీనాథ్, దానయ్య, అనిల్ ఎస్ఎఫ్ఎ నాగేశప్ప, లక్ష్మి స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



# వివేకానంద స్వామి జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో 162వ వివేకానంద జయంతి సందర్భంగా వివేకా ఫ్రెండ్స్ యూత్ మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహనికి మరియు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కి పూల మాలతో జయంతి వేడుకలు చేయడం జరిగిందని వివేకానంద యూత్ ప్రతినిధులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పందుల వెంకటేష్ ఏనుగు మల్లారెడ్డి రెవెల్లి సత్యనారాయణ అత్తాపురం రాజురెడ్డి పులిగిల్ల శ్రీనివాస్ సిలివేరు రమేశ్ జూపెల్లి మల్లేష్ జూపెల్లి గణేష్ పులిగిల్ల లక్ష్మణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపిక

ప్రజా గొంతుక న్యూస్,(జనవరి12)సూర్యాపేట: పట్టణానికి చెందిన కవి, రచయిత, సామాజిక కార్యకర్త, శ్రీ శ్రీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ పోతుగంటి వీరాచారికి తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికైనారని అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు.డాక్టర్ పోతుగంటి వీరాచారి తెలుగు భాష, తెలుగు సంస్కృతి, తెలుగు వైభవం, తెలుగుదేశం సాహిత్యం తెలుగు కళల పరిరక్షణ కోసం నిరంతరాయంగా సాహిత్య, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలలో, సాహిత్యరంగంలో విశేష కృషిగాను శ్రీశ్రీ కళావేదిక మరియు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ , వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయేట్రి అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 21 తేదీన విజయవాడలోని శ్రీ కొత పూర్ణనంద్ విలాస్ కళావేదికలో జరిగే కార్యక్రమంలో పురస్కారం అందుకోనున్నారు, ఈ సందర్భంగా సాహితీవేత్త పోతుగంటి వీరాచారి మాట్లాడుతూ తనను ఎంపిక చేసిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్, జాతీయకన్వీనర్ కొల్లి రమావతి కి జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి ఈశ్వరి భూషణం, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. వీరా చారిని సాహితి మిత్రులు, లింగాల శ్రీనివాస్, ఎస్కే అమీద్ ఖాన్ జార్జ్ కుమార్, పూసోజు పద్మ తుమ్మ రాజా, శివరాత్రి వెంకన్న తదితరులు అభినందనలు తెలియజేశారు.



శ్రీశ్రీ కళావేదిక

143 EVENT

ISO

మీ ప్రతిభ కు - మా పట్టాభిషేకం

ఆహ్వానం

గౌరవనీయులు

వీరాచారి గారు - సూర్యాపేట

తెలుగు భాష - తెలుగు సంస్కృతి - తెలుగు వైభవం - తెలుగు సాహిత్యం - తెలుగు కళలు పరిరక్షణ కోసం నిరంతరాయంగా సాహిత్య, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలతో ప్రభంజనం సృష్టిస్తున్న శ్రీ శ్రీ కళావేదిక మరియు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ ,వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో జరిగే తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారానికి మిమ్మలను ఎంపిక చేసామని తెలియచేయుటకు సంతోషిస్తున్నాము. మీరు సాహిత్యరంగంలో చేస్తున్న సేవలను గుర్తించి జనవరి 21 మంగళవారం-2025 శ్రీ కొత పూర్ణానంద్ విలాస్ కళావేదిక-విజయవాడ నందు జరిగే కార్యక్రమానికి మిమ్ములను ప్రేమ పూర్వకంగా ఆహ్వానిస్తున్నాము.

ఆత్మీయ అభినందనలతో...

కత్తిమండ ప్రతాప్

NO FEE

Office : Hyderabad, Vijayawada, Tirupati, Manchiryal, Rajamahendravaram, Eluru, Tadepalligudem, Delhi, Mysore, Kuwait, Dubai



# ప్రజాదర్బార్ క్యాలండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేటనర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ క్యాలండర్ ను ఆదివారం నాడు ఆవిష్కరించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, దుగ్గొండి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళీ, పబ్బతి సతీష్ రెడ్డి, రాంబాబు, కొండలు రావు, తదితరులు పాల్గొన్నారు..



# ఆర్యవైశ్య మహాసభ మహిళ సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ: స్థానిక గాయత్రి గార్డెన్ లో ఆర్యవైశ్య మహాసభ మహిళ సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ ముగ్గుల పోటీలో మొత్తం 55 మంది పాల్గొన్నారు.పోటి అనంతరం జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు డాక్టర్ మాధంశెట్టి వరూధిని అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్,విశిష్ట అతిథులుగా తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంక్ మేనేజర్ చంద్రజ్యోతి,బీజేపీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిచంద్ర గుప్త,చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్య,వాసవి కన్యకా పరమేశ్వరి ట్రస్ట్ చైర్మన్ పజ్జూరి గోపయ్య,వంగాల కళ్యాణి మల్లారెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేయడం జరిగింది.పోటీలో దాదాపు 55 మంది పాల్గొనగా మొదట రెండవ మూడవ బహుమతులతో పాటు ఏడు కన్సోలేషన్ బహుమతులు,పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి ప్రధానం చేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరము నిర్వహిస్తూ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు,కోశాధికారి బేజిగం బిక్షపతి,రీజియన్ చైర్మన్ పడకండి రవీందర్,సరాబు ఆంజనేయులు,ఉపాధ్యక్షులు జిల్లా రాములు,వైశ్య ప్రముఖులు కిషోర్, వెంకటనారాయణ,జిల్లా మహిళా కార్యవర్గం గంగి శెట్టి అనూజ,కోశాధికారి తమ్మి స్రవంతి ఆర్గనైజింగ్ కార్యదర్శి కౌకోటి రామారావు –రాణి,తేరాల నిర్మల కళావతి,నర్మేట మండల అధ్యక్షుడు జోగిపర్తి ఉపేందర్,కందుకూరి నాగరాజు, కొత్తూరు వెంకటేశ్వర్లు,గట్టు శ్రీనివాస్,శివ రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# వేయి గొంతులు, లక్ష డప్పులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి.

## డప్పుతోనే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులను ఓడిస్తాం.




మంగపేట // ప్రజా గొంతుక //జనవరి 12// వెయ్యి గొంతులు, లక్ష డప్పులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిస్తూ ములుగు జిల్లా మంగపేట మండలంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ, ఎంఎస్పి మంగపేట మండల అధ్యక్షులు ఈసంపెల్లి సురేందర్ మాదిగ, మండల ఇన్చార్జి యంపెల్లి శంకర్ మాదిగ, ఆధ్వర్యంలో గోల్కొండ బుచ్చన్న, కళాకారుల బృందం భారీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇరుగు పైడి మాదిగ, జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యామ్, వివిధ గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో జరిగే వేయి గొంతులు, లక్ష డప్పులు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద క్రిష్ణ మాదిగ, బృహత్ ప్రణాళికతో కార్యక్రమాన్ని చేపట్టారని, మాదిగ సోదరులు, సోదరీ మణులులందరూ లక్షలాదిగా హైదరాబాద్ తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్, కొమరం భీమ్, విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెయ్యి డప్పులు, లక్ష గొంతులు కార్యక్రమం ఆవశ్యకతను రాష్ట్ర నాయకులు ఇరుగు పైడి మాదిగ, జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యామ్ కార్యకర్తలకు సుదీర్ఘంగా ప్రసంగిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ప్రజాసంఘాల నాయకులు, మరియు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, నాయకులు మండల ఇన్చార్జి యంపెల్లి శంకర్ మాదిగ, మల్లేష్ మాదిగ, లంజపెల్లి పెద్ద శీను మాదిగ, చిన్న శ్రీను, నైనారపు కేశవులు, పరికి శ్రీను మాదిగ, యాసం హరీష్ మాదిగ, గాజర్ల రాజు మాదిగ, శ్రీను మాదిగ, కదురు మల్లేష్ మాదిగ, యాసం రాకేష్ మాదిగ, ప్రశాంత్ మాదిగ, నాగరాజు, గుగ్గిళ్ల నరసింహరావు మాదిగ, వంకాయల వెంకటేష్ మాదిగ, లంజపెల్లి సారయ్య మాదిగ, ఆదినారాయణ మాదిగ, యంపెల్లి చందర్రావు మాదిగ, పూస అరవింద్ మాదిగ, పాలమాకుల సోమనర్సయ్య మాదిగ, మల్లెపాక శ్రీను మాదిగ, గోనె నాగేష్ మాదిగ, నైనారపు రాజు మాదిగ, పెద్ద సంఖ్యలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరగాలి.

## ప్రైమరీ హెల్త్ సెంటర్ లలో మందులు అందుబాటులో ఉండాలి.



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి) వైద్య శాఖ కు సంబందించిన అన్ని అంశాలలో వంద శాతం పురోగతి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారుఆదివారం. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ మెదక్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, మాతా శిశు సంరక్షణ కేంద్రం ను ఆకస్మికంగా కలెక్టర్ పరిశీలించారు,ఈ సందర్భంగా ముందుగా సిబ్బంది హాజరు పట్టికలు, మందుల స్టాక్ రిజిస్టర్ , ఓపి రిజిస్టర్ ను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో అన్ని సబ్ సెంటర్ , %జూష్ట్రఔ% , జిల్లా ఆసుపత్రిలో ప్రజల కు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.%జూష్ట్రఔ% ల వైద్య అధికారులతో, %ూచీవీ%, ఆశ లతో %ాజూ%, గర్భిణీ నమోదు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే %జూష్ట్రఔ% వైద్య అధికారులు సబ్ సెంటర్ సిబ్బంది తో రివ్యూ చేసుకోవాలన్నారు.వైద్య శాఖ కు సంబందించిన అన్ని అంశాలలో వంద శాతం పురోగతి రావాలన్నారు.దీర్ఘాకాలిక వ్యాధిగ్రస్తుల మీద ప్రత్యేక దృష్టి పెట్టి వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు.అంగన్వాడీ,ప్రభుత్వ పాఠశాల లో 1 సంవత్సరం నుండి 15 సంవత్సరాలు గల విద్యార్థులను %=ఎంఎ% టీం క్షుణ్ణంగా పరిశీలించి... వారి ఆరోగ్య పరిస్థితుల పైన నివేదిక సమర్పించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి లోనే సాధారణ ప్రసవాలు జరగాలని....ప్రయివేట్ ఆసుపత్రి లో అధిక సంఖ్య లో సి సెక్షన్ లు జరుగుతున్నాయని... దీని మీద వైద్య శాఖ అధికారులు ద్రుష్టి పెట్టాలన్నారు.ప్రైవేట్ గైనకాలజిస్ట్ డాక్టర్స్ , సిబ్బంది కి ప్రసూతి సేవలపై %ాతీఱవత్‌ఱశీఅ% ఇచ్చి సాధారణ ప్రసవాలు చేసేలా అవగాహన కల్పించాలన్నారు సబ్ సెంటర్ , %జూష్ట్రఔ% లా వారీగా వైద్య సేవలు మెరుగు పడాలన్నారు.ప్రతి పీహెచ్సీలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉన్న ఊరు కన్నతల్లితో సమానం...

## - మన మడక క్యాలెండర్ ఆవిష్కరణ




ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి : ఓదెల మండలంలోని మడక గ్రామం సమాచారంతో పాటు గ్రామానికి చెందిన అనేక విశేషాంశాలతో రూపొందించిన మన మడక క్యాలెండర్ ను ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయస్థాయి అవార్డు సాధించిన మంథని మండలం నాగారం గ్రామ సర్పంచ్ బూడిద మల్లేశం ఆవిష్కరించారు. ఆవిష్కరణ అనంతరం మొట్టమొదటి క్యాలెండర్ ను గ్రామపంచాయ తీలో కీలకంగా పనిచేసే పారిశుద్ధ్య సిబ్బందికి బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో రాజకీయాలు ఎలా ఉన్నప్పటికీ ప్రజలు సమిష్టిగా శ్రమిస్తే విజయం సాధ్యపడుతుందని తెలిపారు. గ్రామాభివృద్ధిలో సమాచారం కీలక పాత్ర వహిస్తుందని ,మడక గ్రామానికి సంబంధించిన సమస్త సమాచారాన్ని మన మడక క్యాలెండర్ లో పొందుపరచడం ప్రశంసనీయమన్నారు.గ్రామ సమాచారాన్ని ఉపయోగించుకుని ప్రజలందరి సహకారం, భాగస్వామ్యంతో సమిష్టిగా శ్రమిస్తే గ్రామాభివృద్ధి జరుగుతుందని తెలిపారు.క్యాలెండర్ రూపకర్త నోముల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. తమ తండ్రి కరోనా కాటుకు బలి కావడం కుటుంబాన్ని కలిచివేసిందని, ఆయన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఏదైనా ఒక ప్రజోపయోగ కార్యక్రమాన్ని నిర్వహించాలనే లక్ష్యంతో గ్రామస్తులందరి ఇండ్లలో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా క్యాలెండర్ ను రూపొందించి ఉచితంగా గ్రామంలో ప్రతి ఇంటికి అందజేస్తున్నామని తెలిపారు. సమాచారం ఆయుధం వంటిదని, సమాచారం ఆధారంగా ప్రజలు తమలోటుపాట్లను గుర్తించి గ్రామాభివృద్ధిలో కీలక భాగస్వామ్యం వహించి కృషి చేయాలని కోరారు.ఈ క్యాలెండర్ రూపకల్పనకు అవసరమైన సమాచార సేకరణలో తనకు సహకరించిన కోట సురేందర్ రెడ్డి, రాపోలు బాపూరావు ఆవాల ప్రసాద్ మరియు గ్రామపంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఆవిష్కరణ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి అజ్మీర జ్యోతి సభాధ్యక్షత వహించగా గ్రామపంచాయతీ శిక్షణా నిపుణులు కోట సురేందర్ రెడ్డి సంధానకర్తగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ.. తమకు వ్యక్తిగత రాజకీయాలు ఎలా ఉన్నప్పటికీ గ్రామాభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేస్తామని సభా వేదికపై ప్రకటించారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు కొమురయ్య గౌడ్, మాజీ ఎంపిటిసిలు రాపోలు హనుమంతరావు, ఆవుల ముత్తయ్య, నేహా కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ పల్నాటి దేవేందర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ నందా క్రాంతి కుమార్, పాల సంఘం చైర్మన్ గుడిపాటి కేశవరెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకులు శ్రీకాంత్ గౌడ్, నోముల ఇంద్రారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి గోశిక రాజేశం, బీఆర్ఎస్ నాయకులు వివిధ సంఘాల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ హరివిల్లుగా లీలావతి ట్రస్ట్ కార్యక్రమాలు




ప్రజా గొంతుకన్యూస్ నర్సంపేటగోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై పల్లె వాతావరణంలో ఏర్పాటు చేసిన ఎడ్ల బండ్లు, భోగి మంటలు, రంగవల్లులు కళాకారుల ఆటపాటలు, కోలాటాలను తిలకించారుఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ పూర్వం నుండి తెలంగాణ ప్రాంతంలో జనవరి మాసంలో పంటలన్నీ చేతికి రావడం ధాన్యం పాటు డబ్బు చేతికి అందుతుందని ఈ సందర్భంగా సంక్రాంతి వేల ఆనందంగా పండగ జరుపుకుంటారని ఇండ్ల నిండా ముగ్గులు వేసుకొని బంధు మిత్రులతో పశుపక్షాయులతో ఆనందంగా గడిపే వాళ్ళని గత స్మృతులను గుర్తు చేసుకున్నారు తల్లి ప్రేమ గొప్పతనాన్ని ప్రజలతో పంచుకోవడం జరిగింది అనంతరం ముగ్గుల పోటీలో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి బహుమతుల ప్రధానం చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మన ప్రేమి అవార్డు గ్రహీత గోక రామస్వామి గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ సెక్రెటరీ గోక వినోద్ బాబు స్వప్న, స్థానిక ప్రజా ప్రతినిధులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ఘనంగా పూర్వ విద్యార్థుల

# ఆత్మీయ సమ్మేళనం

దోమ ప్రజా గొంతుక న్యూస్ ఎన్నో ఎళ్ల క్రితం ఒకే పాఠశాలలో మొదటి తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివిన విద్యార్థులు ఓ వేదికను ఏర్పాటు చేసుకొని తమ తమ చిన్ననాటి అనుభూతులను పంచుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను గౌవరంగా పిలిచి సమావేశాన్ని నిర్వహించుకున్నారు. ఆదివారం దోమ మండల పరిధిలోని బొంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 2004-2005 బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థులు గత 20 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఒక్కొక్కరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో గడిపిన మధురమైన జ్ఞాపకాలను నెమరువేసుకోని ఆనందోత్సవాలతో గడిపారు. నాటి ప్రధానోపాధ్యాయులు ప్రభులింగం, ఉపాధ్యాయులు కేశవులు, నర్సింహులు, రమాదేవి, రఫత్సుల్తాన, అరుణ, ఆనంద్రెడ్డి, గోపాల్ను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి వారితో పలు విషయాలను పంచుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులకు శాలువ, పూవ్వుల మాలతో మెమోంటోలను అందజేస్తూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హజరైన మండల విద్యాదికారి వెంకట్ పూర్వ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పూర్తి విద్యార్థులు ఏ రంగంలో పని చేసిన కుటుంబాలను బాగు చేసుకుంటూ జీవనం సాగించాలన్నారు. అనంతరం ఎంఈఓను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# యువతకు ఆదర్శం వివేకానందుడు




ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మంస్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ప్రిన్సిపల్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు వివేకానందుడు యువతకు ఆదర్శమని వివేకానందుని బోధనలు పాటించిన యువత మానసికంగా శారీరకంగా దృఢంగా ఎదుగుతారని తెలుపుతూ బలమే జీవనం బలహీనతే మరణం అన్న వివేకానంద సూక్తులు గుర్తు చేసుకున్నారు. స్వామి వివేకానంద మానవుడు తన అంతరాత్మను తెలుసుకొని ఆత్మజ్ఞాని అవ్వాలని అంతర్ముకుడైన మానవుడు ఉన్నతంగా ఎదుగుతాడని బోధించారని డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరిఅన్నారు. భారత జాతి గర్వించదగిన వ్యక్తి స్వామి వివేకానంద వారు విశ్వమత మహాసభలకు హాజరై భారత దేశ సనాతన ధర్మానికి ప్రతినిధిగా విశ్వ వేదిక పైన భారత దేశ కీర్తి పతాకను ఎగరవేసిన మహనీయుడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ వివేకానంద నుండి నేర్చుకోవలసిన విషయాలు విద్యార్థి దశ నుండే తెలుసుకుంటే విద్యార్థులు అన్ని రంగాల్లోనూ ప్రతిభావంతులుగా ఎదుగుతారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా క్రికెట్ టోర్నమెంట్ లో ఆడిన పోలీసులు ,విలేకరులు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (జనవరి 12) హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో బీసీ కాలనీ మైదానంలో శాయంపేట మండల పోలీసులు మరియు మండల పత్రిక విలేకరులు ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుండగా అందరూ ఆ టోర్నమెంట్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు టోర్నమెంట్లో శాయంపేట సిఐ రంజిత్ రావు ,ఎస్సై పరమేశ్వర్ ఏఎస్ఐ కుమారస్వామి, పత్రికా విలేకరులు అందరూ పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం చేశారు



# కోడి పందాల స్థావరాలపై కోటపల్లి పోలీసుల దాడులు

ప్రజాగొంతుక: జనవరి కోటపల్లికోటపల్లి మండలంలోని నాగంపేట బొప్పరం గ్రామ శివారున ఉన్న అటవీ ప్రాంతంలో కోడిపందేలు నిర్వహిస్తున్నారని ముందస్తు సమాచారం మేరకు స్థావరంపై ఆదివారం ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడంతో పాటు 10 కోళ్ళు , 7 మొబైల్స్ రూ. 59వేల780 నగదును స్వాధీనం చేసుకొన్నారు. అలాగే 4 బైక్‌లు సీజ్ చేశారు. పోలీసుల రాకను గమనించిన పందేం రాయుళ్లు తమ వాహనాలను అక్కడే వదిలేసి పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసులు పట్టుకోవడం జరిగింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు.



# ఘనంగా మిత్రుడి జన్మదిన కార్యక్రమం

మంగపేట //ప్రజా గొంతుక // ఏటూరునాగారం మండలకి చెందిన మహ్మద్ గాయసుద్దీన్ జన్మదిన కార్యక్రమని ఆ మండలానికి చెందిన బండారి లక్కీ ఆధ్వర్యంలో గాయస్ మిత్రులు ఘనంగా జరిపారు ఉదయం పూట కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చారు మధ్యాహ్నం ఏటూరునాగారం కమలాపురం వెళ్లే దారిలో జీడివాగు దగ్గర వంట కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో లక్కీ, గణేష్, రణం, ప్రశాంత్, గాయస్, పీపా ఇంకా తన మిత్రులు అందరు పాల్గొన్నారు



## రజాకారులని తరిమి కొట్టిన వీరనారి చాకలి ఐలమ్మ వారసులం

# రజకుల హక్కులకే పోరాటం చేస్తాం

## రజక సంఘం బచ్చన్నపేట పట్టణ ఉపాధ్యక్షులు

## పెళ్లి మెల్లి సురేష్ బాబు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న వీరనారి చాకలి ఐలమ్మ రజక సంఘం బచ్చన్నపేట మండల ఉపాధ్యక్షులు పెళ్లి మెల్లి సురేష్ బాబు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వాలు బీసీలుగా ఉన్న రజకులను ఎస్సీ లోకి మారుస్తామని అధికారం కోసం ఓట్ల కోసం రజకులని వాడుకొని మాపై ఎటువంటి ఆదరణ చూపించకుండా కాలం వెళ్ళబోస్తున్నారు రజాకారులని తరిమి తరిమి కొట్టిన వీరనారి చాకలి ఐలమ్మ వారసులుగా ఉన్న మమ్మల్ని ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి రజకుల హక్కులపై మాకు రావాల్సిన ప్రభుత్వ పథకాలు ప్రతి రజకునికి అందేలా చొరవ చూపాలని అన్నారు. సమాజంలో మాపై ఉన్న ఈ చిన్న చూపు వల్ల తీవ్ర మనోవేదనకు గురి అవుతున్నాం ఇస్త్రీ షాప్ పెట్టుకున్న ప్రతి ఒక రజకునికి ఫ్రీ కరెంట్ తో పాటు ఇస్త్రీ పెట్టెను అందించాలి దోబీ ఘాట్ ఏర్పాటు చేయాలి ప్రతి మండలంలో డ్రై క్లీనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలి గౌడ సంఘాలకు ఇచ్చిన విధంగా టూవీలర్ వెహికల్ తో పాటు 50 ఏళ్లు నిండిన రజకులకు పెన్షన్ ఏర్పాటు చేయాలి సమాజంలో తగిన గుర్తింపు దొరికేల ప్రభుత్వం చొరవ తీసుకోవాలని తెలిపారు.

# రిటైర్డ్ ఆర్మీ జవాన్ ను సన్మానించిన జర్నలిస్టులు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలోని ఇటికాలపల్లికి చెందిన రిటైర్డు ఆర్మీ జవాను బోడిగం తిరుమల్ రెడ్డిని ఆదివారం బచ్చన్నపేట జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తేలుకంటి మురళి, ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టులు పంబాల మల్లేశం, మల్యాల బాలనర్సయ్య, వనమైన వెంకటేష్ గౌడ్, చింతల మధు కృష్ణ, కర్రె రాజులు పాల్గొని తిరుమల్ రెడ్డి ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మురళి మాట్లాడుతూ దేశానికి ఇరవై ఏళ్లకు పైగా సేవలు అందించిన తిర్మల్రెడ్డి పదవీ విరమణ పొంది గ్రామానికి చేరుకోవడం జరిగిందన్నారు. వారి తల్లితండ్రులు ఎంతో గొప్ప వారని కొనియాడారు. ఇక నుంచి గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపు ఇచ్చారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



# గ్రామాలలో ఆర్.ఎం.పి ల సేవలు గొప్పవి....

## కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిటి విద్యనాథ్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండల ఆర్.ఎం.పి పి.ఎం.పి మండల అధ్యక్షుడిగా ఎన్నికైన బండారి ఆంజనేయులు ను పడమటి కేశవపురం గ్రామ ప్రజలు, నాయకులు ,సామాజిక వేత్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యనాథ్ ఆధ్వర్యంలో శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా పడమటికేశవపూర్ గ్రామంలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ, నిత్యం అందుబాటులో ఉంటున్న బండారి ఆంజనేయులుకు మండల అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం ఎంతో సంతోషంగా ఉందని వారు అన్నారు. వారి సేవలు ప్రజలకు ఇంకా ఎంతో అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మ సంజీవరెడ్డి, జంగిటి ప్రభాకర్, చల్ల సంతోష్ రెడ్డి ,డాక్టర్ మహాదేవ్, ఎర్రోళ్ల నరసింహయాదవ్ ,ఎర్రోళ్ల రాజు ,వనం సదానందం, నరసింహులు ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

